M Reg No 3152

ప్రతి 3 అణాలు

శుక్రవారము 29-9-50

హిమాలయ ప్రగతి

ఈ వారంలో
ఆంధ్ర
రాజకీయ
భవిష్యత్తు ?
విజయవాడ విశేషాలు
చదవండి


సంపుటి 22 | సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 39



చరిత్ర ప్రసిద్ధమైన సింహగడ కోట ఆకారంలో నిర్మింపబడ్డ గాంధీ నగర సింహద్వారం.

★

సమావేశంలో పటేల్‌తో ఏదో సందేహ నివృత్తి చేసుకొంటున్న పండిట్ నెహ్రూ.



నాసిక్ ప్రాధాన్యం

జయపూర్ కాంగ్రెస్ జరిగిన 21 మాసాలకు నాసిక్ కాంగ్రెస్ జరిగింది. జయపూర్ సమావేశంలో వున్నంత వుత్సాహం నాసిక్‌కు లేదు గాని, జయపూర్‌కంటే ఎక్కువ ప్రాధాన్యము, ఎక్కువ ఆందోళన కలిగించేదిగానే నాసిక్ సమావేశం సంభవించింది.

స్వతంత్ర భారతదేశంలో జరిగిన ప్రథమ సమావేశంగా జయపూర్ వుత్సాహాతిశయాన్ని కలిగిస్తే, దేశంలో సాధారణ ఎన్నికలముందు జరిగిన చివరిసమావేశంగా ప్రాముఖ్యతవహించి, రాష్ట్రపతి ఎన్నికల్లో అగ్రనాయకుల మధ్య వచ్చిన విభేదాలు స్థిరీకరింపబడుతుందా లేదా అన్న అనుమానంతో నాసిక్ కాంగ్రెస్ జరిగింది.

కాని, శ్రీరామచంద్రుని ఆవాసంతో పునీతమైన యీ పుణ్యక్షేత్రం, దుష్టులైన శూర్పణఖకు లక్ష్మణునిచే తగిన ప్రాయశ్చిత్తం జరిగిన యీ పవిత్రప్రదేశమైన నాసిక్‌లో జరిగిన యీ కాంగ్రెస్, నీతిబాహ్యులైన కాంగ్రెస్ వాదులకు బుద్ధిచెప్పి, ఋజుమార్గవర్తనులైన, పరిపాలకులకు ప్రోత్సాహమిచ్చి, కొన్ని సంవత్సరాలవరకు భారత భవిష్యత్తు రూపురేఖలు దిద్దగల అత్యంత ముఖ్య నిర్ణయములు చేయగలదని ఆశించారు. కాని యీ ఆశలన్నీ అడియాసలైనవి. కాంగ్రెస్‌లోని కలహమునే ప్రతిబింబించినట్లు, యిది ఒక నిత్యకృత్య వ్యవహారంగా జరిగిపోయింది.

అనవసర ఉలికిపాటు

శ్రీ టాండన్ ఎన్నికతోనే, ఏదో బ్రహ్మాండము బద్దలైపోతున్నదనేంత భయంకరమైన కలతో నెహ్రూ ప్రభృతులు నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. టాండన్ కేవలం మతరాజకీయ వాదియని, అభివృద్ధి నిరోధకుడని భావం నెహ్రూ ఆయన ప్రకటనవల్ల అందరిలో ఏర్పడింది. కాని అదంతా అనవసర ఉలికిపాటేనని తేలిపోయింది. టాండన్ కూడా కాలానుగుణ్యంగా పరిణామం చెందే వాస్తవిక రాజకీయవాదిగా రుజువయింది.

అకళంక దేశభక్తుడు
ఆదర్శ కాంగ్రెస్‌వాది టాండన్

శ్రీ పురుషోత్తమదాస్‌టాండన్ ఒక విశిష్ట లక్ష్యాలు, అభిప్రాయాలుగల ఆదర్శ కాంగ్రెస్ వాది. 67 సంవత్సరాల వయస్సుగల టాండన్ యు. పి. రాజకీయాలలో 1919 నుండి అత్యంత ప్రముఖపాత్ర వహించారు. అందరు కాంగ్రెస్ నాయకులవలెనే లాయరు వృత్తిలో వుండి గాంధీజీ స్వరాజ్య శంఖారావం చెవులబడగానే వృత్యంతరాలకి స్వస్తి చెప్పిన వ్యక్తి. అలహాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా, అలహాబాద్ మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడుగా, యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేశారు. యు. పి. శాసనసభాధ్యక్షుడుగా 1937 నుండి వ్యవహరించినవ్యక్తి. యు. పి. కిసాన్ వివాదాల ఉద్యమానికి, రైతుల తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. 1920 నుండి ప్రతి వుద్యమంలో జైలుకుపోయారు.

కాని నెహ్రూ మొదలగు కాంగ్రెసువాదులవలెగాక, టాండన్ లో గాంధీజీ నైతిక సిద్ధాంతాలు, పరిపాలనా శక్తి యీనాటికి ప్రతిబింబిస్తున్నవి. కాంగ్రెసు వాదులలో ప్రబలిపోయిన అవినీతిని గూర్చి ఒక బహిరంగసభలో బాహాటంగా విమర్శించిన కార్యదక్షుడు టాండన్‌కే నిజాయితీకి ప్రతిబింబాలు. కాంగ్రెసుకు కావలసింది సంఖ్యాబలంగాదు, పరిపాలనాశక్తి, ధర్మపరత్వమేనని టాండన్ పలుమారు ప్రకటించారు - మొన్న నాసిక్ కాంగ్రెసులోకూడా యిదే వుద్ఘాటించారు.

కాని టాండన్‌లో మొదటినుండి, యీనాటికూడా వున్న ప్రత్యేక లక్షణం ఆయన ఎన్నుకొన్న సిద్ధాంతానికి, ఏ పరిస్థితుల్లోనూ కట్టుబడివుండడం. టాండన్ యీ పట్టుదలే, ఆయన అధ్యక్షుడుగా ఎన్నుకొన్నప్పుడు పలు సందేహాలకు దారితీసింది.

టాండన్ రాష్ట్రభాషావివాదంలో మొదట నుండీ సంస్కృతపద భూయిష్టమైన హిందీయే దేశభాషగా ఉండాలని వాదిస్తున్నారు. ఈ విషయంలో గాంధీజీతో భేదాభిప్రాయాలొచ్చినా, టాండన్ తన అభిప్రాయాలను మార్చుకోలేదు. కనుక హిందీ ప్రచారానికి గాంధీజీయే రాజీనామా యివ్వవలసివచ్చింది.

— కొనసాగింపు 12 వ పేజీలో

నాసిక్ కాంగ్రెస్ నాయకత్వం

నూతన భూస్వామ్య నిర్వచనకు ఉపక్రమించునప్పుడు, అభ్యుదయమార్గం వైపుకే దృష్టి సారించవలెను ★

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణ సంఘమువారి నివేదికనుండి గత అయిదు వారాలుగా ప్రకటించిన వ్యాసాలలో మనదేశములలోని వివిధ వ్యవసాయ విధానాలనుగూర్చి వివరిస్తూ, ఏ ఒక్క వ్యవసాయపద్ధతినికానీ దేశమంతటా ప్రవేశపెట్టకుండా అన్ని పద్ధతులను పరీక్షించి చూడడం అవసరమని వివరించబడింది.

ఒక రైతు స్వాధీనంలో వుండదగిన భూమియొక్క గరిష్ట, కనిష్ట పరిణామాలనుగూర్చి మన్నటిస్తూ మరి, ధర్మసంస్థల విషయంలో పాటించవలసిన ప్రత్యేక విధానంగూర్చి చెప్పబడింది. పోయినవారం మరి ధర్మసంస్థల విషయమై శ్రీ ఓమండూరు రామస్వామిరెడ్డియార్ గారి ప్రత్యేక సూచనలు ప్రకటించాము.

ఈ వ్యాసంలో భూమి హక్కులనుగూర్చి సవిశదంగా తెలిసికొంటారు.

వ్యవసాయ సంస్కరణల సమగ్ర పరిశీలనలో వ్యవసాయ విధాన నిర్ణయమెంత ప్రాధమిక ప్రాధాన్యం కలిగివున్నదో, రైతుకు భూమి మీద వ్యక్తిగతంగా వుండే హక్కులు, ఆ హక్కులు ఏ సాంఘిక ఆర్థికవ్యవస్థక్రింద అనుభవించవలసి వున్నదో అట్టి ఆధిపత్యంయొక్క స్వభావాన్ని సరిగా నిర్ణయించడం, ఆ ఆధిపత్య పరిపాలనకు అనువైన ప్రాతినిధ్యాన్ని సంఘటితపరచడం — ఇవికూడా అతి ముఖ్యమైనవే, భూమి హక్కులకు సంబంధించిన కొన్ని పరిశీలికను గూర్చి చర్చించుటకు ముందు, భారతదేశంలోని ప్రధాన భూమి హక్కు విధానాల పరివర్తనాక్రమాన్ని గూర్చి క్లుప్తంగా తెలుసుకొందాం. దీనివల్ల మేము నిషేధించే పరిశీలిక ఈ పురాతన దేశపు భూ విధాన పునరుజ్జీవనకేగానీ, ఇప్పటి వ్యవసాయ సాంప్రదాయాన్నుండీ విప్లవాత్మకంగా మార్పుచేయుడం కాదని అర్థం చేసికోగలరు.

భారతదేశంలో మూడు విధములైన భూమి హక్కు విధానాలు గలవు-జమీందారీ, మహల్వారీ, రైతువారీ. తూర్పు ఇండియా సంఘము యొక్క రాజకీయ అధికారం దేశంలో ఒక



ప్రాంతంనుంచి వేరొక ప్రాంతానికి వ్యాపించే కొద్దీ, తన రాజకీయ ఆధిపత్యాన్ని నిర్వహించుకొనే నిమిత్తం ఆదాయం వసూలుచేయటానికి వీలుగా ఒక ఆర్థిక విధానం ఏర్పరచబడింది. భూమినుంచి వీలయినంత ఎక్కువగా పన్ను రాబట్టే ఉద్దేశంతో కంపెనీ ఉద్యోగులు వీలయినంత తక్కువ నిరోధం కలిగిన మార్గాన్నే అనుసరించారు. కొన్ని చోట్ల, అలవాట్లు ఆచారాలను పాటించారు. ఎక్కువ వసూలుకు అడ్డంవచ్చినప్పుడు త్రోసిపుచ్చారు.

శాశ్వత సెటిల్‌మెంటు

ప్రారంభంలో తూర్పు ఇండియా కంపెనీవారు, బెంగాల్, బీహార్, ఒరిస్సాలలోని జమీందార్లకు శిస్తు వసూలు గుత్తకిచ్చారు. వారన్ హేస్టింగ్సు తాత్కాలిక, స్వల్పకాలిక సెటిల్‌మెంటు పద్ధతులను ప్రయత్నించి విపరీత ఫలితాలు పొందాడు. కడపట కారన్ వాలీస్ ద్వార శాశ్వత సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెట్టాడు. ఆంగ్లేయుల అనుభవం అతనికి రాగానవచ్చింది. శాశ్వత సెటిల్‌మెంటు ప్రవేశపెట్టబడిన ప్రదేశాలలో, రైతుల సంతృప్తిమీద ఆధారపడ్డ భూస్వామిక పెట్టుబడిదారీ విధానాన్ని సృష్టించడమే అతని ఆశయం. జమీందార్లకు రైతులనుంచి వచ్చిన శిస్తులోనుంచి 10/11 వంతు కంపెనీకి. మిగిలిన 1/11 వంతు జమీందారుకు చెందునట్లు నిర్ణయించబడింది. శిస్తు నిర్ణయం, ఊహామీద ఆధారపడి తప్పితే, భూమిని సర్వేచేసి కానీ, భూసారాన్ని బట్టిగానీ, ఏ నేలలో ఎంతపండుతుందనే దాన్నిబట్టిగాని నిర్ణయించబడలేదు. 1858 సంవత్సరము వరకు శాసన రూపకంగా రైతుకు రక్షణ కలిగించే చెప్పుకోదగిన ప్రయత్నాలేవీ జరగలేదు.

శాశ్వత సెటిల్‌మెంటు విధానంలో కొంతకాలం ప్రభుత్వంలో శిస్తు పరిమితంగా వసూలవుతుండటంవల్ల తూర్పు ఇండియా కంపెనీవారు తృప్తిపడ్డారు. అందుచేత, శాశ్వత సెటిల్‌మెంటు పద్ధతిని, ఉత్తర మద్రాసు, దక్షిణ ప్రాంతాలలో కొన్ని ప్రాంతాలలో కూడా ప్రవేశపెట్టడానికి పూనుకొన్నారు.

1783 లో బెంగాల్ గవర్నరు శాసన సభలో ప్రసంగిస్తూ శాశ్వత సెటిల్‌మెంటు విషయమై ఇట్లు చెప్పాడు.

"1793 మొదలు 1859 వరకు 60 సంవత్సరాల కాలంలో యజమానులు అభివృద్ధిపొంది ధనవంతులయ్యారే కానీ, గ్రామాలలోని జనసమూహాలు నలిగిపోయారు. రైతులపైన విధించబడే శిస్తును పరిమితించేసే షరతులు సెట్లు పోయి, రైతులు కొందరికి మాత్రమే ఉంటుండిన ప్రత్యేక హక్కులన్నీ నశించి, భూస్వాముల దురాక్రమణ పెరిగిపోయింది.

1808 వ సంవత్సరంలోనే ఇతర ప్రదేశాలలోకూడా శాశ్వత సెటిల్‌మెంటు పద్ధతిని వ్యాప్తి చేసేటందుకు అధికారులకు సంకోచం కలిగింది. ప్రధాన ఆశయం, వీలయినంత ఎక్కువ శిస్తు వసూలు రాబట్టేటనుక, శాశ్వతంగా ఒక్కొక్క రాష్ట్రం చెల్లించవలసిన శిస్తు మొత్తానికి స్థిరపరచడం. కంపెనీ డైరక్టర్లకు ఆమోదనీయంగా కన్పించలేదు. తూర్పు పంజాబ్ ప్రభుత్వం, శాశ్వత సెటిల్‌మెంటు పద్ధతికి వ్యతిరేకం...

—తరువాయి 11 వ పేజీలో

మా కరాచీ విలేకరి యింటర్వ్యూ!

శ్రీ జోగీంద్రనాధ్ మండల్

శరత్ సి. వి. నరసింహం

మూడు సంవత్సరాలక్రితం, రక్షాబంధన్ (శ్రావణ పూర్ణిమ) రోజు, ఉస్మానాబాద్‌లో జరిగిన సమావేశంలో వృషణాయుడు, సిగ్గు పూప లంగల శ్యామవర్ణుడైన ఒక వ్యక్తిని నేను కలుసుకొన్నాను. ఆ రోజు అతనిని కరాచీ అచుత్ జాతి (హరిజనులు) సన్మానించింది. అతనే పాకిస్థాన్ న్యాయ, కార్మికశాఖామంత్రి శ్రీ జోగీంద్రనాధ్ మండల్.

దేశవిభజన తర్వాత కొంతకాలంవరకుకూడా, హిందువుల ప్రాబల్యంలోవుండిన పత్రికలు అతనికి చాలకొద్ది ప్రాముఖ్యం మాత్రం యిచ్చేవి. హిందూపత్రికా రచయితలు ఆయన సమావేశాలకు హాజరైనా ఏదో మాటసామెతలో, లేదా ఒక గ్రుక్కెడు కాఫీ దప్పరించుటలో హాజరయ్యేవారు. మరుసటిరోజు పత్రికల్లో అతని ఉపన్యాసాలుగాని, కార్యక్రమాలుగాని కనుపించేవి కావు. ఆయన న్యాయిజే అజాం చేతిలో ఒక రబ్బరు స్టాంపని దూరదూరంగా అభిప్రాయపడుతుండేవాళ్ళం. గత సంవత్సరంవరకు తమ కష్టనష్టాలను చెప్పుకొనుటకు ఆయనను కలుసుకొనాలనే తలంపే కరాచీ హిందువులకు వుండేదికాదు. పోయిన నెల (1949) శ్రావణ పౌర్ణమికి మండల్‌ను మేము మాటసామెతకు ఆహ్వానించాము. అతనొచ్చాడు. హిందువులమనస్సులను మార్చగలిగాడు. ఆయన శక్తిసామర్థ్యాలను హిందువులమైన మేము చాల ఆలస్యంగా గుర్తించాము. అప్పటినుండి ఆయన మాకు సహాయకుడు, మార్గదర్శి అయ్యాడు. మా కష్టసుఖాల్లో భాగస్వామి అయ్యాడు.

జోగీంద్రనాధ్ మండల్ 1904 లో జన్మించాడు...

బెంగాల్‌లోని బారిసాల్‌లో జన్మించాడు. అక్కడే బి. యం. కాలేజీలో చదివి 1929 లో డిగ్రీ పొందాడు. కలకత్తా విశ్వవిద్యాలయం 'లా' పట్టాన్ని స్వీకరించాడు. 1936 లో కలకత్తా స్మాల్ కాజస్ కోర్టులో, బరిసాల్ బార్‌లో చేరాడు. ఆ సంవత్సరమే బరిసాల్ సాదర్ స్థానిక స్వపరిపాలనా సంస్థకు ఎన్నికయ్యాడు. 1937 బెంగాల్ శాసనసభకు, 1940 లో కలకత్తా కార్పొరేషన్ సభ్యుడుగాకూడా ఎన్నుకోబడ్డాడు. 1943 లో బెంగాల్ సహకార పరపతి శాఖామంత్రిత్వాన్ని పొందాడు.

మండల్ బెంగాల్ రాష్ట్ర నిమ్నజాతుల సంఘాధ్యక్షుడుగా, అఖిల భారత నిమ్నజాతుల సంఘ కార్యవర్గ సభ్యుడుగా వ్యవహరించాడు. 1946 లో తిరిగా బెంగాల్ శాసనసభకు ఎన్నుకోబడి, న్యాయశాఖామంత్రిగా తీసుకోబడ్డాడు. 1946 జూన్ లో ఏర్పడిన కేంద్ర తాత్కాలిక ప్రభుత్వంలో లీగ్ సభ్యుడుగా న్యాయశాఖామంత్రి అయ్యాడు. 1947 ఆగస్టు 15 తేదీ పాకిస్థాన్ న్యాయ, కార్మికశాఖా మంత్రిగా నియమింపబడ్డాడు. ఆ పదవిని యింకా నిర్వహిస్తూనే వున్నాడు.

ఈ సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజు, స్వామి నారాయణాలయంలోని హిందూ పరిషత్తు ప్రారంభోత్సవానికి శ్రీ మండల్‌ను ఆహ్వానించాము. ఈ సందర్భంలో మండల్ యింకేమా, పాకిస్థాన్ ప్రభుత్వాలను నిశితంగా విమర్శించాడు. "యుద్ధాన్ని వెల్లడించటంలో నేను జంకను సుమా!" అని నిష్కర్షంగా చెప్పాడాయన.

తాను పాకిస్థాన్ మంత్రినని ప్రకటిస్తూ,

—తరువాయి 10 వ పేజీలో

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.



ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసులు ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని చోట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

"పన్నుల భారంతో కృంగిపోతున్న ఫిలిం పరిశ్రమను బంగారు గనియని భావించుట తగదు"

—శ్రీ యస్. యస్. వాసన్.

భారత చలన చిత్రనిర్మాతలలో ప్రముఖ స్థానం వహించిన మేధా సంపన్నుడు, జెమినీ స్టుడియోస్ అధిపతి, 'ఆనంద వికటన్' పత్రికా సంపాదకుడు శ్రీ యస్. యస్. వాసన్ ఫిలిం విచారణ సంఘానికి సమర్పించిన నివేదికలో నిక్కచ్చిగా విశదంగా నిర్మాతలయొక్క కష్ట సుఖాలనుగూర్చి పేర్కొన్నారు. ఫిలిం పరిశ్రమ బంగారుగనియని భావించేవారికి వాసన్ లెక్క వేసి, ఇంతఖర్చు – ఇంత ఆదాయం, ఇంతలాభం, ఇంత నష్టం – అని స్పష్టంగా తేల్చి చెప్పుతూ మితిమీరిపోయిన నిర్మాణఖర్చులు, భరింపజాలని పన్నులతో ఫిలిం పరిశ్రమ వడుమ విరిగిపోతున్న దశే కాని, మీరనుకొన్నట్లు, అనుకుంటున్నట్లూ బంగారుగని కాదని విశదపరిచాడు, వాసన్ వివేకశాలి గనుక నే ఇంత చక్కగా అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు నిర్మాతల కష్టనిష్ఠూరాలు వెల్లడించగలిగాడు.

"సినిమాలపన్ను బ్రహ్మాండమైన ప్రచారణ, ఫిలిం తారలకు నిర్మాతలు శిరసు వంచి చెల్లిస్తున్న ఊహాతీతమైన వేతనాలు – ఇవన్నీ ప్రజలలోనే గాక ప్రభుత్వానికికూడ ఇండియాలోని పట్టి మలలోకంతా ద్వితీయ ఉన్నత స్థాన ఆక్రమిస్తున్న ఫిలిం పరిశ్రమ ఒక కల్పవృక్షంగా కాన రావటంలో వింతలేదు. కాని మీరలా అనుకుంటున్నారంటే అది చాలా పొరబాటు, ఇటు చూడండి. ఈ లెక్కలు గమనించండి" అంటాడు శ్రీ వాసన్.

ఖర్చు పదిహేను రెట్లు పెరిగింది....

"1935 లో ఒక చిత్రం నిర్మించటానికి సరాసరి రు 35,000 ఖర్చయితే పరిస్మరం, అనగా 1950 లో 5 లక్షలకు తక్కువ కాకుండా అవుతూంది. పదిహేనేండ్లలో పదిహేను రెట్లు పెరిగిపోయింది! తోడుతోడుగా పబ్లిసిటీ ఖర్చులు, మార్కెటింగ్ వ్యయాలు నిర్వహణఖర్చులుకూడా పెరిగాయి. కాని సినిమాకు వెళ్లే ప్రేక్షకుల సంఖ్యలో గానీ, సినిమాటిక్కట్ల ఖరీదులోగానీ సరిసమానమైన హెచ్చింపురాలేదు."

ఫిలిములు తయారుచేయడం సబ్బులు తయారు చేయడం వంటిది కాదు, బట్టలు నేయడం వంటిది కాని కాదంటాడు వాసన్. ప్రతివాడికీ నచ్చ చెప్పటానికి అనువుగా ఫిలిం నిర్మాణానికి ఒక ప్రమాణం ఏర్పర్చడం కాని, ఒక ఫిలిమును ప్రపంచమంతటా ప్రదర్శించగల్గటం కాని సాధ్యమయ్యే పని కాదు. ప్రజల విభిన్న రుచులను గుర్తించుకొని కృషి చేయాలి.

ఆపదలన్నింటినీ దాటుకొని, కష్టాలన్నీ గడచి, పడక ఒద్దు చేరిందనుకొందాం. అప్పటికైనా లాభం రావలెనంటే ఎంతడబ్బు వసూలు కావాలో అంచనా వేశారు శ్రీ వాసన్—

చిత్రనిర్మాణంలో దానికి సంబంధమైన కృషి మేరకు—	రు. 5,00,000
అడ్వర్టయిజ్‌మెంటు, పబ్లిసిటీ, ప్రచారాలకు	,, 1,25,000
ఒక్కొక్క కాపీకి రు 25,000 చొప్పున 50 విడుదల కాపీలకు	,, 1,25,000
మూడేండ్లకు నూటికి రు 6 చొప్పున వడ్డీ—	,, 1,30,500
కుల్లు	8,80,500

ఇంతపెద్ద పెట్టుబడికి మార్కెటులోకలిగే ఇబ్బందులనుంచి తట్టుకోవాలంటే నూటికి రు 50 లు లాభం వేసుకోవాలి కనుకలాభం | ,, 4,40,250

లాభం వేసుకోవాలి కనుకలాభం	,, 4,40,250
పై లాభం నిలబెట్టుకోవాలంటే నిర్మాత చెల్లించవలసిన ఇన్కమ్‌టాక్సు	,, 2,92,671
కుల్లు మొత్తం	రు 16,13,421

అనగా ఒక చిత్రం నిర్మించడానికి రు 5 లక్షలు ఖర్చుపెడితే దానిమూలంగా నిర్మాతకు 16 లక్షల 13 వేల 4 వందల ఇరవై ఒక్క రూపాయలు వసూలు కావలసివుంటున్నది.

పై లెక్కల్లో వడ్డీవిషయం ఇలా వివరించాడు వాసన్:—

"చాలామంది పెట్టుబడిదార్లకు తగినంత మొత్తం చేతిలో సిద్ధంగా వుండదు. అందుచేత వారంతా అప్పువుచ్చుకొన్న డబ్బుమీద ఆధార పడతారు. వడ్డీ ఎంత తక్కువ వేసుకొన్నా 6% కంటే తగ్గదు. 10% నుండీ 60% వరకు వ్యాపించి వుంటుందనే దానికి కావలసినంత నిదర్శనముంది. సాధారణంగా ఒక చిత్రం నిర్మించడానికి ఒక ఏడాది పట్టుంది. దానివల్ల వసూలు చేరడానికి రెండేళ్లు పట్టుంది. ఆ చిత్రంద్వారా రాగల్గినంత డబ్బు రావడానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. ఖచ్చితంగా లెక్క వేసుకొన్నా ఏడాది నిర్మాణానికి, రెండేళ్లు ప్రదర్శనకూ - మొత్తంమూడేళ్ళకు తక్కువ కాకుండా పట్టుంది. కనుక 6% చొప్పున మూడేళ్లకు రు 1,30,500 లు వడ్డీ అవుతుంది."

విడుదలచేసే కాపీలు విషయంలోకూడా, పైకొల్లటుంటటికీ కనీసం 50 కాపీలు కావాలి. ఒక కాపీ 2,500 చొ॥ రు 1, 25,000 అవుతుంది.

కోటిమంది ప్రేక్షకులు వీక్షిస్తేనే....

"గల్లాపెట్టెలో పడ్డప్రతి రూపాయ ప్రొడ్యూసర్ జరుకు చేరుకుండదనుకోవద్దు. దానిలో దానికి పన్నెండు పెట్టెలు చాలావున్నాయి! అసలు గమ్యస్థానంచేరేసరికి "అంపాగరు నుకుజ చేతులు తొరవ శరీరంబును కలిగిగిలవస్తుంది! నిర్మాతకు గేటు దగ్గర వసూలు చేసినదాంట్లోనుంచి మూడోవంతే ముట్టుతుంది. సినిమాహాలు యజమానికి ఇవ్వవలసిన భాగంయిచ్చి, డిస్ట్రిబ్యూటరుగారి కమీషన్ చెల్లించి, కట్టవలసిన వినోదపు పన్ను కట్టి - భరించవలసిన ఇత్యాది ఖర్చులన్నీ భరించి తీగా చేతికి వచ్చేది రూపాయకు 0-5-4. మాత్రమే. అనగా ప్రొడ్యూసరుకు పైనచేసిన లెక్క ప్రకారం రు 16,13,421 లు వసూలు కావలెనంటే సినిమా ప్రదర్శనశాల గేట్లదగ్గర 49 లక్షలు వసూలు కావాలి. అంటే ఒక కోటిమంది ప్రేక్షకులకు పైగా ఆ చిత్రాన్ని వీక్షించాలన్నమాట!"

మార్కెటు చిన్నది

"5 లక్షలు ఖర్చుపెట్టిన చిత్రానికి, 49 లక్షలు రావాలి, ఒక కోటిమంది చూడాలి! ఇంతమంది ప్రేక్షకులు దొరికేది ఎలాగు?

తెలుగునాడి జనాభా 2 కోట్ల 80 లక్షలు, అరవలు 2 కోట్ల 20 లక్షలు - వీళ్లంతా సినిమాచూడేవాళ్ళేనా? అసలు అందరూ చూడగలరా?"

"జనాభాలో నూటికి 40 మందికి సినిమాలు చూడే అనుకూలంలేదు. పల్లెల్లో పాతికమందికి అక్కడ అక్కడే ఎక్కడెక్కడో ఉంటున్నారు. కనుక 100 కి 70 మంది సినిమాలు చూడరు. మిగిలిన 30 మంది మాత్రమే ప్రేక్షకులుగా పరిగణిస్తారు. తమిళనాడులో 2 కోట్ల 20 లక్షల మందిలో 55 లక్షలు మాత్రమే సినిమాలకు వస్తారు. అనగా పెట్టుబడిచేసిన మొత్తం తిరిగి రాబట్టుకోవలెనంటే చాల తక్కువ కదా? మార్కెటు చిక్కులిచిన్నది. కనుక నిర్మాత ఎక్కువనుండని అలక్షించవలెనని అనిపిస్తుంది. అయితే ప్రయోజనమున్నదా అంటే. ఈమధ్య ఉత్తమ చిత్రాలకు వచ్చిన లెఖలనుబట్టి తమిళనాడులో సరాసరిన నూటికి 9 మంది మాత్రమే ప్రేక్షకులుగావచ్చారు."

—కొరత 9 వ పేజీలో

* * *

సినిమాలనుగూర్చి అధ్యక్షుడు టాండన్ గారి అభిభాషణ

నాసిక్ కాంగ్రెస్ అధ్యక్షతోపన్యాసంలో శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గారు ఇట్లు పలికారు: "... కళాసంపదల సద్వినియోగపరచే సమస్య సమాజ నాయకులు తమ మనసునందుంచుకోనుట వారి విధ్యుక్త ధర్మం.

కళా సంపదల దుర్వినియోగమునకు నా దృష్టిలోవున్న ఉదాహరణం నేడు అధిక ప్రచారం కలిగివున్న చలన చిత్రాలు."

నిర్మాతలారా, బహుపరాక్ !

* * *



"మాయారంభ" సమీక్ష

బలిజేపల్లివారి కవిత్వ మాధుర్యంతో రసస్వాదయాలను రంజింపజేసే చిత్రం "మాయారంభ". పింగళి సూరనామాత్య సృష్టిరైన కళాపూర్ణోదయంలోని 'కలభాషిణి' చరిత్రను తారుమారుచేసి తిలకించుమలావర్చి మరికొంచెం వింతరూపంతో పుట్టింది యీ మాయారంభ.

ఈ "మాయారంభ"లో నాయిక కళావతి. ఆమె విద్యాధరుడనే గంధర్వుని ప్రేమిస్తుంది. ఇరువురూ నారద మునీంద్ర నిశిష్యులే. ఎవరో ఋషి తపోభంగం చేయవచ్చిన రంభకోసం నలకూబరుడుకూడా భూలోకంలో అవతరించి, కళావతిని మోహించి కళావతీ విద్యాధరుల వియోగానికి కారణభూతుడౌతాడు. విద్యాధరుడు శేవసమయంలో అతని రూపముధరించి కళావతి సరస చేరిన నలకూబరుని విద్యాధరుడుచూచి మనసు విరిగి కళావతినివిడి తీర్థయాత్రలకు వెళ్లిపోతాడు. అతనిని వెదుకుతుంటూ కళావతి ఆశేక ఇక్కట్ల పాలై కడకు వెనుకపావులోచిక్కి ఆంధురాలవుతుంది.

రంభ, కళావతిపై పగబూని ఆమెను మారి మార్చుటకు పాల్పడుతుంది. కడపటిఘట్టంలో రంభా, నలకూబరులు-కళావతీ, విద్యాధరులు నారదుని సన్నిధిలోచేరి వచ్చినవాళ్ళు ప్రతిసుఖంగా వుంటారు.

కథారచన కళాపూర్ణోదయాధారంతో వెర చేరిందనుటకు సందేహంలేదు. పింగళి సూరన్నకు కృతజ్ఞత తెల్పుకోకపోవుట బలిజేపల్లివంటివారు కూడా చేయదగనిపని కాదు. ఈ కథను మార్చవలసిన అవసరంలేదు. అయినా మార్చినందువల్ల రసాభాస కాలేదుగనుక మేలే. కొన్ని సన్ని వేశాలలో రసపుష్టి పరిపక్వంపడింది. కడపటి ఘట్టంచేరేవరకు కథలోని ఔత్సుక్యంతో పూర్తిగా వహించి నిరసంగా చేసింది.


"భర్తలు భార్యలకు లొంగి వుండాలగదూ" అంటూ అడుగుతూంది నలకూబరున్ని మాయారంభ వరలక్ష్మి

అంజలీదేవి సమర్థతతో నటించింది. సుస్థిరాణిగా తనకౌశల్యం ప్రదర్శించింది. కాని భర్తతోటి పునస్సమాగమం సంధించిన దృశ్యంలో పసపడింది. యన్. టి. రామారావు నలకూబరపాత్రకు ప్రాణంపోశాడు. అతని అభినయంలో లోపంలేదు. నేర్పుతో నటించాడు. రంభగా నటించిన వరలక్ష్మి, విద్యాధర పాత్రను పోషించిన రఘురామయ్య, నారదవేషధారి సి. యస్. ఆర్. తమ తమ పాత్రలను శక్తికొలది పోషించారు. వసుమతిగా బలిజేపల్లివారు ప్రేమనిపించారు. తదితర పాత్రలలో మునివేషధారి నారాయణరావును ప్రశంసించవలసివుంటుంది.

మొత్తంమీద చిత్రం నాటకఫక్కిలో తయారైందని చెప్పక తప్పదు. తెలుగు చిత్రమే కాని, తమిళ చిత్రం చూచిన విధంగా వుంది. దర్శకత్వంలో స్వావలంబన్ని కలిగించగల నేర్పు ఎక్కడా గోచరించలేదు. ఫోటోగ్రఫీ, కళం, సామాన్యంగా వున్నాయి అర్థంతంగా రాణించలేదు— అన్నీ చెప్పి శివరావు విషయం చెప్పకుండా వదిలి పెడితే ఎట్లా. అతను లేనంటే అంతా జానికి తీరనిలోపం ఏర్పడి వుండేది. ఇందులో తన మామూలు ధోరణితో కొంత క్రొత్తదనం కూడా కనబరిచాడు.

ఎలాగో పెన్నారు కర్తైన తప్పించుకోవాలని రెండు దృశ్యాలుమాత్రం వున్నాయి. మొదటి నన్ను వేశంలోనూ, శివరావు ప్రవేశించిన సన్నివేశం లోనూ కన్నుకొట్టడం క్లోజప్పులో మాపించారు. అవి రెండు అసహ్యంగా వున్నాయి.

దేవతలు అరాచకులని కదా పురాణాలు ఉద్ఘోషించుట! ఈ "మాయారంభ"లో నటులు చదువు వచ్చారు. రంభకు మంగళీకరించాస్తారు! కలిలోపమా! దర్శకునిదోషమా!

"ఆనంద భేరి".

సాగుచేయబడని భూములు ప్రభుత్వ స్వాధీనం చేసుకొనుట

ప్రభుత్వం జారీ జేసిన ఉత్తరువు

దేశమందలి ఆహారోత్పత్తి సమస్యలను ప్రత్యేకముగా 1949 ఏప్రిల్ 15, 16 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్రప్రభుత్వ ప్రతినిధుల సమావేశములో, ప్రయివేటు భూఖామందులచే సాగుచేయబడక వదలిపెట్టబడిన బంజరు భూములను సాగుచేయు నిమిత్తం స్వాధీనపెట్టుకొనుటకు ప్రభుత్వమునకు అధికారమిచ్చునట్టి ఒక శాసనాన్ని చేయవలసివున్నదని సిఫారసు చేయబడెను.

ప్రభుత్వం ఆ సిఫారసు విషయమై రెవిన్యూ బోర్డువారితో సంప్రదించి దానిని పరిశీలించిన పిదప తగునైన ఉత్తర్వు చేయుటకు నిశ్చయించింది.

ఈ ఉత్తర్వు మద్రాసు రాష్ట్రమంతటికీ వర్తించును. ఫోర్టు సెంటుజార్జి గెజెట్‌లో ప్రచురింపబడిన తేదీనుండి ఇది అమలులోకి రాగలదు. ఈ చట్టములో పేర్కొనబడిన ఆహారపైరులు అను మాటకు అర్థం—అన్నివిధములైన ధాన్యములు అనగా వడ్లు, అన్నిరకముల మెట్టధాన్యాలు, కాయధాన్యాలు, పప్పులు, కాయగూరలు, ప్రభుత్వం తెలియజేయునట్టి ఇతర ప్రత్యేక పైరులు.

ఒక భూఖామందు తనస్వాధీనంలో సాగుయోగ్యమైన బంజరుభూమిని సాగుకాలంలో, కలెక్టరు జారీచేసేనోటీసు అందినదినానికి ముందు కొంతకాలం సాగుచేయకుండానే వుంచినయెడల ప్రస్తుతం అమలులోవున్న ఇతరచట్టములతో గానీ ఉత్తర్వులతో గానీ నిమిత్తములేకుండానే వ్రాతమూలకమైన నోటీసుద్వారా ఆ భూమిని స్వయముగా గానీ మక్తాకుఇచ్చిగానీ నోటీసు జారీచేసిన నాటిమొదలు మూడుమాసాలు లేదా కలెక్టరు ఇవ్వగలగడువులోగా సాగుచేసి ఆహారపైరులు వేయవలసిందిగా ఆదేశించవచ్చు.

అటువంటిభూమి ఒకరైతు లేదా, కౌలుదారుని స్వాధీనమందున్న పక్షమున, భూమి యజమానికి, కౌలుదారు లేక రైతుకు ఇద్దరికీకూడా కలెక్టరు నోటీసును జారీచేయును.

అయితే అటువంటిభూమి ప్రజలలో ఒక వర్గ ప్రయోజనార్థం ఉంచబడినదిగా, నోటీసు జారీ చేయబడు తేదీకి ముందటి సంవత్సరంలో రికార్డు చేయబడియుండిన పక్షంలో పై విధముగా నోటీసు జారీచేయబడదు.

ఈ నోటీసు జారీచేయుటకుగాను, ఆయా భూఖామందు, రైతులేక కౌలుదారుకు కలెక్టరుయొక్క నోటీసు నకలును అందజేయుటంద్వారా నెరవేర్చబడును. ఆ వ్యక్తిని కనుగొనుటకు వీలుగాని పక్షంలోగానీ, లేదా అతడు నోటీసుకు పుచ్చుకొనక నిరాకరించిన పక్షంలోగానీ, నోటీసుయొక్క నకలు అతని ఇంటిబయట తలుపుకు అతికించడం ద్వారాగానీ, లేక దాని సంబంధమైన భూమిలో కంటికి వెంటనే కనిపించునట్టి స్థలంలో నకలును గుచ్చిపెట్టడంద్వారాగాని నోటీసు జారీచేసినట్లు పరిగణించబడును. నోటీసుఅందిన పక్షంరోజులు లేక కలెక్టరు నిర్ణయించు వ్యవధికిలోగా భూమి సాగుయోగ్యంకాదనిగానీ, సాగుచేయబడుచున్నదనిగాని కలెక్టరును తృప్తిపరచినయెడల పై నోటీసు రద్దుపరచబడును.

పైనచెప్పినరీతిగా భూఖామందు భూమి సాగుకు ఇవ్వబడినట్లు తెలియజేసినయెడల, భూఖామందునకు ఇవ్వబడిన నోటీసుమాత్రం రద్దు చేయబడును.

నోటీసుఏ వ్యక్తికైతే జారీచేయబడునో ఆవ్యక్తి ఇవ్వబడిన గడువుతీరేలోగా నోటీసులో చెప్పబడినరీతిగా నడుచుకోవలెను. అందుకు తప్పిన యెడల ఆవ్యక్తిపై తీసుకోవలసిన ఇతరచర్యలతో కేసితో గాని నిమిత్తంలేకుండా, జూన్ 30 కి అంత్యమయ్యే కాలంవరకు అనగా సాధారణంగా మూడేండ్లవరకు ఆ భూమిని సాగుచేసేహక్కు వేలంవేయుటకు ఆజ్ఞాపించవచ్చు. వేలంద్వారా వచ్చిన మొత్తంలోనుంచి శిస్తు, ప్రభుత్వానికి రావలసిన ఏవైనా ఇతరబాకీలుపోను మిగిలిన మొత్తాన్ని పరిహారంగా ఆసామికి చెల్లిస్తారు.

వేలంవేయునపుడు ఆ భూమిని కొనే వ్యక్తి అందులో 'ఆహార' పంటలనుమాత్రమే పండించే షరత్తువిధించబడును. అందుకు తప్పినయెడల సాగుబడి హక్కు గడువుతీరకముందే ముగింపు చేయబడుతుంది—

అట్టిసందర్భంలో వేలంలోతీసుకొనువాటి సాగుహక్కు ముగింపుచేయటంమూలాన కలిగే ఎలాటి నష్టమైనా అచ్చుకోవలసి వుంటుంది. ఆ నష్టాన్ని అతనివద్దనుంచి శిస్తుబాకీగా వసూలు చేయబడుతుంది—

ఈ ఉత్తర్వు ననుసరించి కలెక్టరు తీసుకొను చర్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం వుంటుంది. వాటిని సవరించుటకుగానీ, అందలి నిబంధనలను అమలుపరచుటకు అవసరమైన నిబంధనలుచేయుటకుగానీ రాష్ట్రప్రభుత్వ ఆధిపత్యములోవుంటుంది.

గాజుల పెళ్లూరుఎస్టేటులో కంచల అన్యాక్రాంతము

23 తేది కాళహస్తి తాలూకా గాజుల పెళ్లూరులో శ్రీ ఆరణి రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో, ప్రభుత్వాన్ని మోసగించు వుద్దేశంతో యీ ఎస్టేటు జమీందారు, అధికార్లుకలసి, గ్రామ పశ్చిమ చెరువుకు తూర్పునవున్న 400 ఎకరాల కంచెను, పెద్ద భూస్వాములకు ప్రీమియము పుచ్చుకొని 1946లో పట్టాలు పుట్టినట్లు మాసం క్రితం పుట్టించి, లెక్కలలో పొందుపరచి ప్రభుత్వ మోసగించుటకు అందజేసివున్నారని, అధికార్లు యీ దొంగ లెక్కలను పరిశీలించి, దానిని రద్దు పరచమని, దానికి కారకులైనవారిపై చర్య తీసుకోవలసిందని కోరుతూ తీర్మానించిరి.

ఈ సభలో సుబ్బరామదాసుగారు కూడా వుపన్యసించిరి. —ఓ. వి

ఏడు జిల్లాలకు నీటిపారుదల సౌకర్యంకల్గించే కృష్ణా-పెన్న ప్రాజెక్టు

కృష్ణా- పెన్నారు ప్రాజెక్టు పరిశీలన చురుకుగా సాగుచున్నది. దీనికి ప్రత్యేకంగా శ్రీ శేషాచార్యులుగారిని డిప్యూటీ కలెక్టరుగా నియమించారు. వారు 26 తేదీ జరిగిన నెల్లూరుజిల్లా ఆహారసంఘ సమావేశంలో ప్రాజెక్టు వివరాలను చదివి వినిపించారు. ఇవి ఖచ్చితమైన లెక్కలుకావని, వీటిలో మార్పువుండవచ్చునని వారు తెలియపరిచారు. వారి రిపోర్టులోని ముఖ్యవిషయాలను క్రింద వివరిస్తున్నాము ఏడు జిల్లాలలో యీ ప్రాజెక్టుమూలంగా సాగుకాగల భూమి వివరం.

కర్నూలు	4,50,000	ఎకరాలు	చిత్తూరు	1,00,000	ఎకరాలు
కడప	3,00,000	,,	చెంగల్పట్టు	6,50,000	,,
గుంటూరు	1,50,000	,,	దక్షిణార్కాడు	2,50,000	,,
నెల్లూరు	13,00,000	,,	మొత్తం	32,00,000	,,

నెల్లూరుజిల్లాలో తాలూకాలవారీగా సాగు

తాలూకా	సాగుకాగల గ్రామాలు	మొత్తం సాగు ఎకరాలు	[illegible]	[illegible]
సూళ్లూరుపేట	128	54,810	40,179	14,631
గూడూరు	142	1,38,887	29,602	1,09,285
వెంకటగిరి	107	70,787	27,644	43,093
రాపూరు	28	36,923	2,896	34,030
నెల్లూరు	88	1,73,954	1,19,260	54,694
ఆత్మకూరు	51	96,483	13,699	82,784
కోవూరు	69	86,322	45,050	41,272
కావలి	78	1,04,207	32,481	71,726
కందుకూరు	146	2,47,602	24,694	2,22,908
పొదిలి	2	4,156	189	3,967
మొత్తం	854	10,16,081	3,37,691	6,78,390

ఈప్రాజెక్టు నిర్మాణఖర్చు 135 కోట్లు కాగలదని, ఈమొత్తాన్ని, ప్రాజెక్టు మూలంగా లాభపడే భూములపై ఎకరానికి 50 మొదలు 200 రూపాయలవరకు వసూలు చేయవచ్చునని, యిదిగాక శిస్తు మొదటి కారుకు ఎకరానికి 15 రూ., రెండవ కారుకు 11 రూ॥ల వంతున వసూలు చేయవచ్చునని శ్రీ శేషాచార్యులుగారు అందులో తెలిపినారు.

రేబాల సుజాతమ్మగారి ధర్మం

నెల్లూరు కస్తూరిదేవివిద్యాలయమునకు స్వర్గీయ పట్టాభిరామిరెడ్డిగారు సుమారు 15 వేల రూపాయలతో ఒక హాలును నిర్మించి యిచ్చుటకు వాగ్దానముచేసి, 3 వేల రూపాయలు బాకీ ఇచ్చియుండిరి.

వారి ధర్మపత్ని సుజాతమ్మగారు తన భర్తపేర ఆ హాలును నిర్మించి యిచ్చుటకు సమ్మతించి రెండుమూడు వాయిదాలలో ఆ మొత్తాన్ని ఇవ్వ సంకల్పించి ఇప్పుడు రు 3,000 లను విద్యాలయమునకు పంపిరి. ఈమె ఔదార్యమునకు విద్యాలయ పరిపాలకులు మిగుల కృతజ్ఞులు.

అల్లీ బాక్ హాల్లో ప్రొగ్రెసివ్ యూనియను రీడింగ్ రూముకు ప్రత్యేక భవనమును నిర్మించి ఇచ్చుటకు వాగ్దానము చేసియుండిరి. ఆ వాగ్దానము మేరకు తన భర్తపేర ఆ రీడింగు రూమును సుమారు 22 అంకణముల భవనమును (సుమారు రు 15,000 లు అగును) నిర్మించి ఇచ్చుటకు పూనుకొన్నందుకు మిక్కిలి సంతోషము. సదరు భవన శంకుస్థాపన గాంధీగారి జన్మదినమగు 2.10.50 నాడు శ్రీ గోపాలరెడ్డిగారిచే జరుపబడును.

ఒక విశేషము:—పై రెండు వాగ్దానములు కూడా మరణశాసనములో పట్టాభిరామరెడ్డిగారు వ్రాయకపోయినను సుజాతమ్మగారు చేయబూనుకొనుట మిక్కిలి గమనింపదగినది. శ్రీ పట్టాభిరామరెడ్డిగారు మరణించియు సజీవులై యున్నట్లేగదా!

నడిగడ్డ కేంద్రంగా కమ్యూనిస్టులదాడి?

★

గుంటూరుపోలీస్ ఈ ప్రాంతంలో తగినచర్యలు జరపవలెను

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా నడిగడ్డ పెద్ద కమ్యూనిస్టు కేంద్రమని, ఆ ప్రదేశం కొండలు, అడవులతో నిండివుండడం, ఆ దీగాక జిల్లా కేంద్రానికి చాల దూరాన వుండడం - యిక్కడ వారు తలదాచుకొనుటకు, బలపడుటకు, చుట్టుపక్క గ్రామాలపై దాడులు జరుపుటకు చాల అనుకూలంగా వున్నదని తెలుస్తున్నది.

ఇటీవల దర్శి తాలూకా పోతవరంపై రికే దాడి జరిపి వుంటారని అనుమానింపబడుతున్నది. ఆ ప్రాంతపు ప్రజలలో నడిగడ్డలో ఒక కమ్యూనిస్టు దళం ఏర్పడివున్నదని, అదే నెల్లూరు జిల్లాలోని దర్శి ప్రాంతంలో కూడా దాడులకు ప్రయత్నిస్తున్నదనే ప్రచారము వుంది. దీనివల్ల నెల్లూరుజిల్లా పోలీసుకు కూడా వారిజాడ కనిపెట్టడం, వారిని నిరోధించడం కష్టంగావుంటుంది.

గుంటూరుజిల్లా పోలీసు ఆ ప్రాంతంలో తగిన శ్రద్ధ వహించనట్టు తెలుస్తున్నది. గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు వెంటనే నడిగడ్డ ప్రాంతంలో పోలీసు చర్యలు అధికంచేసి, వారికి ఆశ్రయంలేకుండా చేయుమని కోరుచున్నాము.

విజయవాడ విశేషాలు

★★★ మహాప్రత్యేక విలేకరి ★★★

కాంగ్రెసు మహాసభ మూలంగా యిటీకి వారంరోజులు, అటీకి వారంరోజులు ఆంధ్రరాజకీయాలలో ఒకస్థబ్ధత ఏర్పడింది. ప్రతి నిమిషంలోనూ కాకపోయినా ఆరుగంటలకూడా నుమారుగా ఫోనులుంది వెళ్లాయి. టాండక్ ఎన్నికట్టు ఆంధ్రులకు ఊత్సాహంగానే వున్నారని కొందుముఖాల వాయకులు పత్రికటింమకొనేందుకని తమ తమకు చెందిన వాసింతా శేవగొట్టుకొని వెళ్లిపట్టు కవపడుతోంది.

వీరయితే నేం, ఆంధ్రదేశంలోని ఆ పదిహేను గోజులు వాతావరణంమాత్రం చల్లబడింది. కాని వానిక్ పాకుమాత్రం యిక్కడవరకు కొట్టింది ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాన్ని రద్దుచేస్తూ న్యూఢిల్లీ వర్కింగ్‌కమిటీ తీర్మానాన్ని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఆటుపిమ్మటచేసిన తీర్మానంద్వష్ట్యా పునరాలోచించి ఆనిర్ణయం సరియైనదనే నిర్ధారించాను. ఇంకొకలాగు చరుగుతుందని ఆశించినవారుమాత్రం ఎవరూ

రాష్ట్రకాంగ్రెసు తనకిష్టంవున్నా, లేకపోయినా కృనుకిష్ణకు కట్టుబడి కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ తీర్మానాన్ని అమలుచేసింది. పాటిల్‌కు బలవాసంఘాన్ని ఎన్నుకోవడం, అఖిల భారత కాంగ్రెసుసంఘ సభ్యులను ఎన్నుకోవడం జరిగిపోయింది. రాష్ట్రకాంగ్రెసుసంఘంతాలూకు డబ్బు 1,98.812 రూపాయల చిల్లర ఆలిండియా కాంగ్రెసుఖాతాకు బదిలీచేశారు. ఇక పాటిల్‌కు పరికరాస్తులు అప్పచెప్పడంమాత్రం. అదీ జరిగిపోయినట్లే ఎంగవచ్చును.

ఇకపోతే పాటిల్‌కు భాధ్యతయిన రాష్ట్ర కాంగ్రెసునెన్నికలు జరపడమున్నది.

ఎన్నికలు క్రిందటి సారి ఎక్కడ నిలబడిపోయాయో అక్కడనుండి పారంభం కాగలవని ఆక్టోబరు చివరిలోగానే జరిగిపోవడానికి మాటికి తొంభైపాస్తు అవకాశంవున్నదని తప్పితే నవంబరు మొదటివారంలోగానైనా జరిగిపోతాయని అనుకుంటున్నారు. పాటిల్‌వచ్చే సూచనలు లేవుగాని ఆయన పరినిధి ఎవరైనా రావచ్చునను కుంటున్నారు.

ఇది యిప్పటికి జరుగుతున్న ఊహాగానం. ఎందుచేతనంటే నిశ్చయంగా ఈఎన్నికలుజరిగే, ఒక ఒద్దునపడేవరకూ ఏది ఎలాజరగబోయేది చెప్పడం చాలాకష్టం. మొదటినుండి ఆంధ్రకాంగ్రెసు ఎన్నికలలో ఏనిముషాన ఏకొత్త మార్పువస్తుందో ఊహించడంకష్టం అనే నావుద్దేశం.

కాని యిప్పుడనుకుంటున్న కార్యక్రమం పాగిపోతుందనుకోవడానికి, ఊహా తీతమైన మార్పులు రావని గట్టిగా అనుకోవడానికి ప్రబలకారణం యింతవరకూ చూడూ బన్నఅంటే తలకూపే డాక్టరుపట్టాభి అధ్యక్షుడుగా ఉండకపోవడమే గాక తిమ్మని బ్రమ్మిగాను బమ్మిని తిమ్మినిగాను చేతుగల ప్రతిభాకంరుడు కళా లేకపోవడం.

చల్లిగా, బలికిగా ఏనుగు చేయి రూపాయలే న్నట్టు కళా కార్యదర్శి అయినా కాకపోయినా ఆంధ్ర రాజకీయాల్లో యింకా కొన్నాళ్లవరకూ తన యిష్టం చల్లినట్టు తిప్పుకోగలడని వాదించే వాళ్ళుకొంతమంది వున్నారు. కాని అది సంకేయాస్పదమే. పైగా పాటిల్‌కూడా స్వతంత్రుడు; అందుచేత కళా మాటవలన ఆయన ఎల్లప్పుడూ ఆలోచిస్తాడని భరోసా ఏమిటి?

కాని 'చే ఆంధ్రరాజకీయాల క్రమం ఛిన్న వ్యక్తులలో కొందరు ఆంశాలపై వుంటుంది. మొదటిది టాండక్ కార్యవర్గ నిర్మాణం. రెండవది రాష్ట్ర కాంగ్రెసు సారథ్యం ఎవరు వహిస్తారు.

టాండక్ కార్యవర్గ నిర్మాణం ఈ రెంటిలోనూ మొదటిది అతిముఖ్యమైనదిగా చెప్పుకోదగినది. టాండక్ కార్యవర్గంలో కళా మళ్లీ కార్యదర్శి కాగలడని వార్త ప్రచారంలో వున్నది. ఇప్పుడు గల యిద్దరు కార్యదర్శులను ముగ్గురకు పంపిణ్య పెంచగలరనే విషయం జమీందారైతు పాఠకులకు తెల్సిన విషయమే. అయితే యిటివలలో రంగా గారికి కార్యదర్శి పదవి కస్తుందనుకున్నాను; ఇంకా యిప్పటికీ ఆశ వున్నది. కాని యిటీవల యీ సందర్భంలో కళాపేరు బాగా చాలా ప్రచారంలో వున్నది.

కళాయేగాని కార్యదర్శి అయితే రాష్ట్ర కాంగ్రెసు వర్గనుండి ప్రతి కార్యక్రమంలోనూ అడ్డు తగులుతాడనేది నిశ్చయం. ఆంధ్ర కేసరి అందుకే బొంబాయినుండి ఉన్నత పదవుల అధికారాలో అధికారమిస్తూనియోగం చేసేవాడికి నూతన కాంగ్రెసు కార్యవర్గంలో స్థానమివ్వకూడదని చేసిన హెచ్చరిక పరిశ్యేషంగా ఆంధ్ర రాజకీయ వివాదాల పరిస్కారం దృష్ట్యా ఆలోచించమను సలహా కళామ దృష్టిలో పెట్టుకొని చేసిన నిర్ణయమని స్పష్టంగా తెలుస్తోంది. ఇక హోదా కళా యీ నిర్ణయం మనిషూరి మారేదు కాయవచ్చునట్టు ఊర్మి పిల్లి అనుప్రాసంగా మాత్రం వినపడేట్టు చేయగలడా? గురు శిష్యులమధ్యల పేగు బంధాలు తోకవిరిగితీం. అయినా పటేల్, నెహ్రూల యిద్దరి ఆశీర్వాదం కళాకు వున్నా దంటారు. ఏది ఏమయినా కళా కార్యదర్శి కావడంమాత్రం రాష్ట్రకాంగ్రెసువర్గానికి పెద్ద ఆటంక మవుతుంది నిశ్చయం. అప్పుడు ఆంధ్ర రాజకీయాలు కనీసం సంవత్సరాల మూర్ఖాన్నే పోతాయి.

కాగా డాక్టరు పట్టాభి ఒక్కడే మాజీ అధ్యక్షుడుగామాత్రం సభ్యుడుగా అయే నిర్ణయాలుకూడా వున్నాయి. ఇంతేకాదు పట్టాభి అధ్యక్షతకాలం పట్టాభిని మాజీకాంగ్రెసు అధ్యక్షుడుగా తీసుకోవడానికి పరిశీలనకం కాలేదు. పట్టాభికి ఒక్క ఓటే సభ్యత్వంవస్తే, కళా కార్యదర్శి అయినంత హెచ్చు అధికారం కాకపోయినా కొంత్తం పై రాష్ట్ర కాంగ్రెసువర్గం మార్పులో

బహిరంగ లేఖలు

శ్రీ దేవిరెడ్డి వెంకురెడ్డిగారికి
పార్టు పెదవూరు.

ఆర్యా,

మీ అబ్బగారి జ్ఞాపకార్థం రెండువేల రూపాయలతో ధర్మసంస్థకు ఒకగది నిర్మించి ఇస్తానన్నారు. వీండ్లు-భూండ్లు అయినా దాని సూచే మురచిపోయినారు. కస్తూరిదేవి విద్యాలయమువారు, ఆల్లూరు హైస్కూల్ వారు మిమ్మల అడిగిఉన్నారు. మీ ఇష్టంవచ్చిన ఏదో ఒక సంస్థకు త్వరగా మీ వాగ్దానం చెరవేర్చెదరని కోరుచున్నాము.

—"జమీందారైతు"

★ ★ ★

శ్రీ దుర్గా రామమూర్తి, యం. ఏ. గారికి,
రాయాజీపేట, నెల్లూరు.

ఆర్యా,

మండల కవిసమ్మేళనం ఒక సంవత్సరంతోనే సరిపెట్టారు. ప్రతివిటాచేస్తుంటే ఎందరో కవయిత్రులు ముందుకురావడానికి పోటీపడుతూ వుంటుంది. ద్వితీయ విఘ్నంగాకుండా రెడ్డిగారిని కనుక్కొని మీరు పారంభించవలెనని ప్రార్థన.

—"జమీందారైతు"

★ ★ ★

వెజవాడ పాపిరెడ్డిగారికి,
సోషలిస్టు నాయకుడు,
బుచ్చి.

ఆర్యా,

కొండ్ల పంక్షాంగోనుంచి మీ సోషలిస్టు బయల్దేరడంటే సంతోషించనివారుండరు. మీరు దీయకలసి కార్యక్రమం చాలావున్నది ముందు తమ సంస్థానాధిపత్యంక్రిందవుండే అయిందారి గ్రామాలలో పైతులనడే గాధం వర్ణనాతీతం. చెన్నూపల్లెగ్రామ పైతులు ధాన్యపు కిస్తుల విషయంలో తమ సంస్థానపు పదాఘాతంక్రింద పడిగి నుగ్గునూచైపోతున్నారు. ముందు ఆ కార్యక్రమానికి నాయకత్వంవహించి గొళ్ళిస్తులు పన్నచ్చేట్టు చేశారంటే పైతులకు ఎంతో ఉపకారంగా వుంటుంది. సామాన్య జనాన్ని తనగొట్టి తిని పోని ఆశలు కల్పించి సిద్ధిపురం కాలనీ విషయంలో అడ్డుపెట్టే కార్యక్రమంకంటె తమ చేతులలోవున్న విషయాన్ని ముందు చక్కబెట్టి తర్వాత వెలపటి ప్రపంచానికి దముచేయడల పిందిగా ప్రార్థన.

—"జమీందారైతు"

★ ★ ★

ఏ. సి. రెడ్డిగారికి,
గూడూరు.

ఆర్యా,

కొడవలులాగు చెరువు విషయంలో ఏ.సి.రెడ్డి ఆర్డ్యుమెంటు, మీ ఆర్డ్యుమెంటు - రెండూ విన్నాను. ఆయన ఆరూ వాలుగు పది అంటే మీరు ఆది పరికాదు, వాలుగూ ఆరూ పది అని వాదించడం రుచిగానేవుంది. వృథాగా ఈ కాలత్నేపంకంకె, వెంకటగిరిలో పూర్ హాస్పిటల్ విషయంలో, పూర్ హాస్పిటల్‌కు సంబంధించినకలిసేదు మైకాహైస్కూల్ విషయంలో ట్రస్టీగావుండే రాజాగారికి తగ్గరకటుకు కాలుకుతీసికొని పూర్ హాస్పిటల్‌కు వచ్చే వరుమానాన్ని కొంగలు దొంగలు పూర్లుపంచుకొన్నట్లు అనుభవించడం మీరు కొలిపిన విషయమే. దాంట్లో కొంచెమడి ఆ ఆర్థిమాన్ని మాన్పిస్తే దినానికి రెండువందలమంది పేద విద్యార్థులకు పూర్ హాస్పిటల్‌లో పిడికెడు అన్నం పెట్టించవచ్చు. మీ కాలాన్నీ, ఎంక్వైరీని దీనికి వినియోగించి పబ్లిక్‌కు సహాయపడుదుగని కోరుచున్నాము.

—"జమీందారైతు"

చందరాయు అనే చెప్పాలి.

పరిశీలంగారి కర్ణకలు అటు కళాకు ఎంత పేరిగా దక్కినాయో యిటు రంగాగారికి అంతేనని మనం గుర్తుంచుకోవాలి. క్రమశిక్షణ తప్పుడయిన పందర్భంలో జరిగిన పరిణామం మనం కందరకు జ్ఞాపకమే. కళాకు ఏ కారణంచేత కార్యవర్గంలో స్థానమివ్వకూడదో ఆ కారణం చేతనే రంగాగారికి కూడా యివ్వకూడదని పరిశీలకులు వాదిస్తారు. కాని రంగాగారు పరిశీలంగా వుండటం వల్లనో ఏమోగాని వారికి కార్యదర్శిపదవి యివ్వడానికి పట్టుకోమేమని, టాండకుకు కూడా స్పష్టంగా యిష్టమేమని, అందుకు తప్పదని, ఎన్నికలు కాకపోయినా కళా, రామరాజులు మాత్రం ఉండవని అంటున్నారు.

అందుచేత రంగాగారు అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం సభ్యుడుగానో, కార్యదర్శిగానో అయి కళాకు అక్కడస్థానంలేకపోతేనే రాష్ట్రకాంగ్రెసు రాజకీయాలు పాకిగాపోతాయి. లేకపోతే పట్టా ఎన్నికలకు కాంగ్రెసు అధ్యక్షులను నిలబెట్టేవరకు యీ విధంగా వివాదాలమధ్యనే పోతుంటాయి.

రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలు అయ్యేవరకు కార్యవర్గసభ్యుల్లో సమస్యమవరాజకీయాలను పడిపోదు. తర్వాతి రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షపదవి.

జయప్రకాష్ ఆంధ్ర పర్యటన.

భారత సోషలిస్టు పార్టీ నాయకుడు జయప్రకాష్ నారాయణ్ ఆంధ్రదేశంలో సెప్టెంబరు 23 నుండి నవంబరు 1 వరకూ వివిధ జిల్లాలలో పర్యటించుచున్నారు. కృష్ణాజిల్లాలో అక్టోబరు 29 నుండి నవంబరు 1 వరకు చుట్టంటి 2 వ తేదీ మద్రాసు వెళ్తారు

29—10—50 కంకటగిరి, రాపూరు, రాత్రి కూడూరులో మరం. 30 వ కోవూరు, అల్లూరు, బుచ్చి, నెల్లూరు, 31వ కావలి కందుకూరు, దర్శి, పాదిలి కనిగిరి, నవంబరు 1 వ పామూరు, ఉదయగిరి, ఆత్మకూరు, గూడూరు.

వేలం వార్తలు

చోడవరం డి॥ ము॥ కోర్టులో
O. S. 39 of 45 E. P. 23 of 50
కాటికొండ సూర్యనారాయణ —వాది.
చోడేపింటి రామమూర్తిరాజు —ప్రతివాదులు.

వీరభద్రి తా॥ రాజాంధ్రి గ్రామంలో వున్నటువంటిన్ ప్రతివాదులు మీదు,— అనుభవములు గల్గినటువంటిన్ కె ర్ యి ట్టా దాలలా 1. వ స్థలం యం 7—22 ట్లు పల్లంధూమి యు 7000/- మదింపుతోనూ, 3, 4, 5 స్థలములు సు మా రు యు 15—0 లు మొట్ట యు 5000/- లు మదింపుతో నున్నూ 20—11—1950 తేదిన పగలు 11 గంటలు లగాయతు 5 Kollu వరకు సై కోర్టులో వేలము కాలమునుగమకి వలయువారు వేలంలో పాడుకోవచ్చును. వివరంలు కావలసినవారు కందర్ప వెంకటరామేశం—వాదివకీలు రాజమండ్రి (వకీలు) చోడవరం గారి ఆఫీసులో పోగట్టాచేసినయెడల అవసరమైనపోగట్టా తెలుసుకోవచ్చును. కనుక ఇందుమూలంగా ప్రకటించడమయినది.

—కందర్ప వెంకటరామేశం—వాదివకీలు.



నెల్లూరు వినాయక సినిమాలో
రమ్యమైన 2-వ వారం
ముక్త. వి. ప్రొడక్షన్సువారి మనోహర చారిత్రిచిత్రం
ప్రేక్షకహృదయాలను ఉల్లాసాతెలూపే
మహత్తర తెలుగు చిత్రం
మాయాబజార్
అంజలీదేవి, జి. వరలక్ష్మి, శివరావు

ప్రకటన

*

మా తాలూకు నెల్లూరుజిల్లా కింగ్ రాయకొండ గ్రామములోని సిమెంటు కంపెనీ బ్రాంచిలో గుమాస్తాగా పనిచేసిన పోతుల వెంకటరత్నము అనువారిని 19-8-50 తేదీనుండి మా తరఫున గుమాస్తా పనినుంచి తొలగించి యున్నాము. గనుక మా బ్రాంచికి సంబంధించు కె సెం ంటు కొనుగోలు వగైరాలు వారితో ఎవరున్నూ జరుప గూడదు. అందుకు భిన్నముగా ఎవరైనను జరుపు కొనేయెడల మా కంపెనీవారికి ఎట్టి బాధ్యతయున్నూ లేదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

—ఇట్లు—

అలపాటి రామమూర్తి.

ఏజంటు అండ్ డిస్ట్రిబ్యూటరు

బెజవాడ, 20_8_50.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

బాపట్ల డిస్ట్రిక్టు మునసబ్ కోర్టు ఫైలు

O.S. 457 of 24 E.P. 166 of 50

దొంతాల రంగమ్మ వగైరాలు —వాద్లు.

మారెళ్ళయిన రామక్క వగైరాలు —ప్రతివాద్లు.

గుంటూరు డిస్ట్రిక్టు బాపట్ల సబ్ డిస్ట్రిక్టులో చేరిన కొత్తపల్లి నారికేళపల్లి గ్రామములో వేలం కావలసిన 1st Charge ఆస్థివివరం:-

(1) డి॥ నె 211/11B	3_13_0	0_42	
(2) డి॥ నె 211/7	1_3_0	0_13	
			యు 0_55 ట్లు

కేరిమాగాణిభూమి. —వేలం 20_11_50 తేది

—పత్తెనపల్లి పేరయ్యశాస్త్రి, వాదులఅడ్వకేటు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 130 of 50

తోట లలితాంబ - కరెవరం —వాది.

శ్రీ భాష్యం తిరువెంగళాచార్యులు వగైరాలు —ప్రతివాద్లు.

యీ నెంబరులో వాదిపేరటికి 7-వ ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రోనోటు బాలూకు బాకిని రాబట్టుకొను నిమిత్తము యీ నెంబరున దావా చేయుగా నోటీసునిమిత్తము 10-10-1950 తేదీకి వాయిదా వేసినారు. యీ విషయమై సదరు 7-వ ప్రతివాదికి ఆక్షేపణలున్న ఎడల సదరుతేదీ పగలు 10 గం॥కు కోర్టువారిఎదుటహాజరై తెలియపరచు కోవలసినది. లేనిఎడల ఎక్సపార్టి చేయుదురుగాన తెలియపరచడమైనది.

—పెళ్లకూరు చంద్రమౌళి—వాదిఅడ్వకేటు.

In the Court of the District Munsif of CHITTOOR

E. P. 229 of 48. O. S. 513 of 36.

Cheruku Venkatramayya Chetty — Ex-Petitioner.

Sheik Khader Mohiddeen Saheb (Died) & others. — Respondents. J. Ds

Please take notice that the above named ex-petitioner has brought the immoveble properties of the judgement debtors in the above E. P. for sale and that the said sale is posted to 9-10-50. Intending bidders may verify the particulars on the date of sale. The properties are situate in the village Kallur Bakarapet Chandragiri taluk.

— *R. Ramachandra Reddy*, Advocate for Ex petitioner

జమీన్ రైతు

29—9—1950 శుక్రవారము

విక్రుతి భాద్రపద బహుళ తదియ

నెల్లూరు ఎలక్ట్రిసిటీ

—:o:—

నెల్లూరు పవర్ అండ్ లైటు కంపెనీవారు చారి అండ్ చారి వారి మేనేజిమెంటుతో నడుస్తున్న యీసంస్థ నెల్లూరు పౌరులపాలిటి దౌర్భాగ్యంగా పరిణమించింది.

మునిసిపాలిటీతో తగవుపెట్టుకొని యుద్ధమప్పుడే గాక, యుద్ధానంతరం గూడా బోనసు 'బ్లాకౌటు' చేసింది. ఎలక్ట్రిసిటీవుండికూడా లేనట్లే నానాబాధలు పెడుతున్నది. ఒక లైటు సరిగా వెలుగదు. ఒకదినమూ సంపూర్ణంగా నడవదు.

ఇక్కడ ఎవరిని అడుగుటకు దిక్కూదివాణం వుండదు. హెడ్డాఫీసు మద్రాసులో పెట్టి నందున ఏమి జరుగు తున్నదో భాగస్థులకు తెలియదు. ఈ సంస్థవల్ల మేనేజిమెంటు లాభపడుతున్న దేగాని ప్రజలకుపకరించడం లేదు.

ఇప్పుడు అక్టోబరు 2 తేది నుండి గవర్న మెంటు థర్మల్ స్టేషన్ వారు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయబోతున్నారు. కాని యీ ప్రయివేటు సంస్థ అగ్రిమెంటు యింకా వున్నందువల్ల దీని ద్వారా సరఫరా చేయవలసినట్లు ఏర్పడుతున్నది. ప్రభుత్వంవారు సుమారు యూనిట్ 1-కి ఏ రెండణాలో సరఫరా చేస్తే, యీ దళారీలు ఏ అర్ధరూపాయకో పెంచడానికి చూస్తున్నారు. పెనాల్టీ తీసివేసినా సర్‌ఛార్జీని నెత్తిన రుద్దకలేనని చూస్తున్నట్టున్నది. ఇంతవరకు రేట్లు నిర్ధారణ కాలేదు.

పై పెచ్చు క్రొత్తగా సరఫరాకోరే ప్రతివారి యొద్ద పెనా డిపాజిటు సుమారు 23 రూపాయలుంటే, యిప్పుడు 150 రూ. లకు తెచ్చారు. టవున్‌లో దాదాపు 6, 7 వందలు క్రొత్త కనెక్షన్లు వుండవచ్చు. ఈ డిపాజిట్ల మూలంగా లక్షరూపాయలు గుంజవలెనని చూస్తున్నారు. ఎందుకోసం వీర్లు కోరు తున్నారో కారణం చెప్పడంలేదు. ఫోన్‌లో అడిగితే సమాధానమేవుండదు. ఒక్కొకప్పుడు మేనేజరు లేరు అని ఆఫీసువారంటారు. ఉదయంనుండి సాయంత్రంవరకు ప్రయత్నించినా మేనేజరు రాలేదు, వివరాలు మాకు తెలియవు అంటారు. టవున్‌లో ఎక్కడదీపాలు వెలక్కపోయినా, లైనుపోయినా ఫోన్ చేస్తే పలకరించరు. మనిషినిపంపితే సమాధానమే చెప్పరు. ఈవిధంగా మేనేజిమెంటు చాలా బేజవాబుదారీగా పనిచేస్తున్నది.

ఈ కంపెనీ వాటాలన్ని చాలభాగం జిల్లాబోర్డు, యితరులవిగా వుంటున్నది. ఈ విధంగా ప్రశ్నిస్తుంటే అడిగే దిక్కులేక నోరు మూసు కొని చూస్తున్నారు. పలుపర్యాయములు ఆర్థిక మంత్రితోను, యితర మంత్రులతోను యీ దౌర్భాగ్యాన్ని గూర్చి చెప్పకొని ప్రభుత్వమే దీనిని స్వయంగా తీసికొని నడపవలసినట్లు కోరబడిరి. మునిసిపాలిటీకూడా ప్రభుత్వమే తీసుకొనవలసినదని పలుపర్యాయములు కోరను. ప్రభుత్వము తీసుకొనుటకు ఆర్థిక లోపమే కారణంగా కనబడుచున్నది. ప్రభుత్వము తీసుకొన్న ఎడల యీ కంపెనీకివ్వవలసిన పరిహారం, చాలభాగం ఈ మండలం వారిదే కాబట్టి కొరత మొత్తాన్నికూడా యీ మండలిచేతనే ప్రభుత్వానికి అప్పుగాయిచ్చి

నెల్లూరు పవర్ హౌస్‌ను ప్రభుత్వం స్వాధీనపరచుకోవలెను

మునుపటి గవర్నమెంటువారిచ్చిన లైసెన్సును బట్టి పై సంస్థ వారి కాలపరిమితి ఇంక కొన్ని సంవత్సరములు జరిగినగాని ముగియదు. ఆ సంస్థ వారి పాలనమును పరిశీలించుచూచిన, సరియైన

> శ్రీ టి ఆర్. పరమశివం
>
> బి. ఎ., బి. ఎల్.

యంత్రములనుగాని పనికిర సంపత్తినిగాని తెచ్చి పెట్టి పురజనుల దీపసౌకర్యములను పవర్ అండ్ లైటు వారు సమకూర్చినవారు కారని స్పష్టమైనది. కావలసిన పవర్ స్టేషన్లను పరిపూర్ణముగా నిర్మించిన వారుకారు. కలసినంత విద్యుచ్ఛక్తిని తయారు చేయగలిగిన యంత్రసంపత్తి చేకూర్చుకొననేలేదు. వారైన హేతువున, అన్ని హోటళ్లను దీపములు గుల్ల లేకున్నలో వెలుగుట అందరము చూచు చునేయున్నాము.

ఈ విషయమిట్లుండ, దీని కనూలు చేయు ఛార్జీలు గణింపబడగియున్నవి. ఇంచుమించుగా యూనిటు 1-కి కొన్ని దమ్మిడీలు తక్కువగా ఒక్క రూపాయ పౌరులయొద్ద పవర్ అండ్ లైటువారు తనాలు చేయుచున్నారు.

అక్టోబరు నెల 2వ తేదీనాడు మనప్రభుత్వము వారు ప్రారంభింపబోవు థర్మల్ స్టేషనునుండి నెల్లూరు పవర్ అండ్ లైట్ కంపెనీవారు యూనిటు 1-కి 0_2_6 వంతున విద్యుచ్ఛక్తిని తాము కొని నెల్లూరు పౌరులకు యూనిట్ 1-కి 0-6-0 వంతున సప్లయిచేయ సిద్ధపడియున్నట్లు తెలియవచ్చుచున్నది. ఈ 0-6-0 కు తోడు నూటికి ఆరవై రూపాయల దామాషాతో సర్‌ఛార్జిసహా పౌరుల నెత్తిపరుడుటయు తటస్థింప నున్నది. నెల్లూరు పవర్ అండ్ లైటువారి జోక్యములేకుండా థర్మల్ స్టేషన్‌వారియొద్ద విద్యుచ్ఛక్తి తెచ్చుకొనువారికి యూనిట్ 1-కి 0_4_6 ప్రకారం లభింపగలదు.

పౌరులకు వాటిల్లనున్న ఇట్టి నష్టపరిస్థితినుండి విడుదల కలుగజేయుమార్గమే లేదాఅని యాలోచనచేయుట అందరికిని విధియైయున్నది. మనకు దాపురించిన ఈ నడిమింటి సంస్థవారిని వదలించుకొనుటకు ఉపాయములేదా? ఉన్నది; దానిని సాధించుటకు ప్రయత్నమవసరము.

మనప్రభుత్వంవారు 'నెల్లూరుపవర్ అండ్ లైటు' ను కొనుగోలుచేసినచో ఈబెడద మనకు తప్పిపోవును. మనకష్టములంతరించును. ఈసంస్థను రమారమి మూడులక్షలరూపాయలతో ప్రభుత్వం వారుకొనివేయవచ్చును. నెల్లూరుపౌరులు యీవిషయములు ప్రకటించి, తగినంత ప్రచారము గావించినచో ప్రభుత్వమువారు ఈ కార్యమునకు అంగీకరించుటకు ఎట్టి ఆటంకములును ఉండవు. కాని ఈ ఉద్యమమునకు నెల్లూరుపౌరులు తోడ్పడవలయును. మూడులక్షల మొత్తము లో ఇంచుమించుగా సగము అంతకుకొంచెము తక్కువ

యీ సంస్థను వెంటనే ప్రభుత్వ స్వాధీనం చేయవలసి వున్నది.

కావున ఆదివారం సాయంకాలం పురమందిరమున సమావేశంకానున్న పౌరులు యీ అన్ని విషయాలు సాకల్యముగా చర్చించి 2 తేదీ యిక్కడకు రానున్న మంత్రులు శ్రీ భక్తవత్సలం, గోపాలరెడ్డి, రాజన్ గార్లవద్దకు రాయబారంవెళ్ళి తగుచర్య పుచ్చుకొనునట్లు గాకినుని పౌరులను కోరుచున్నాము. అంతవరకు ఎవ్వరూ కనెక్షన్లు పెట్టుకొనకూడా మా సలహా.

గానో నెల్లూరుపౌరులు భరించుటకు సమకూర్చినచో కొరతమొత్తము ప్రభుత్వంవారు ఇచ్చి 'పవర్ అండ్ లైట్' సంస్థను స్వాధీనము చేసి కొనుటకు సమ్మతింతురని విశ్వసించుటకు సమంజసముగా నుండును.

పౌరులు భరింపవలసిన దామాషా నెల్లూరు విషయములో గమనింపవలసిన ముఖ్యాంశ మొకటి కలదు. నెల్లూరు మున్సిపాలిటీవారికిని నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డువారికిని ఈ పవర్ అండ్ లైటు సంస్థలో షేర్లువున్నవి. ఈ షేర్లయొక్క ప్రస్తుత కిమ్మత్తును నిర్ణయించి సదరు కిమ్మత్తు మున్సిపాలిటీవారియొక్కయు, డిస్ట్రిక్టుబోర్డువారియొక్కయు కంట్రిబ్యూషన్ గా పరిష్కారము చేయవచ్చును. ఈ రెండు అంశములు అడ్డమువేయగా సామాన్యపౌరజనులు ఈయవలసిన కంట్రిబ్యూషన్ హెచ్చు మొత్తము కావుండదు. నెల్లూరు గూడూరు పట్టణములయందు పెద్దలు మైకాయజమానుల దృష్టి ఈ విషయముపై ప్రసరించుచేని అవలీలగా మన కార్యము సాధకాలముగాగలదు. మన ప్రజాప్రభుత్వమువారు థర్మల్ స్టేషన్ స్థాపించిన పిమ్మటకూడ దాని లాభము సమృద్ధిగా పొందవలెనంటే నెల్లూరు పౌరులు దారుణమైన ఛార్జీలు చెల్లించి అల్లాడవలసిన అతి విషమ పరిస్థితినుండి విడిపడుటకుగా ఈ యుద్యమమును అవలంభించి అందరును పనిచేయుదురుగాక అని హెచ్చరించుచున్నాము.

గూడూరు సంగతులు

లక్ష్మీనారాయణరెడ్డిగారి మీద పంచాయితీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తన్ను కొట్టినాడని పెట్టియుండిన కేసు 28 తేది గూడూరు జాయింటు మేజస్ట్రీటు కొట్టివేశారు.

*　*　*

గూడూరును మునిసిపాలిటీ చేస్తాం, అక్షేపణ లుంటే ఆరువారాల్లో తెలుపుకోమనింది మద్రాసు ప్రభుత్వం.

*　*　*

ఆర్యన్ బ్యాంకు తగాదా: హైకోర్టు స్టేమీద పొన్నబారు రాఘవరెడ్డివర్గంవారు కొంటరు జేయుటకు మద్రాసు వెళ్లియున్నారట.

*　*　*

ఏకోటక యూనాటి హోస్టలు పేరుచెప్పి గోగినేని వెంకటసుబ్బయ్యగారివద్ద ఒడి పట్టాడట! గూడూరు, కోట చుట్టుప్రక్కల గ్రామాల్లో ఆ హాస్టలు పేరుచెప్పి కొండికాయలు చేయుచుంటున్నాడట. తన టీచరు జీతం అడిగితే అరెస్టు చేయిస్తానన్నాడట! సోడా చిన్నయ్య పంకలిని పదిరూపాయలు అడిగాడట! ఎవరయ్యా యీ కాంగ్రెసు దొంగ?

కాంగ్రెసుకు జయ!

కపాళం గుడు! —మాధికేశి.

మీకు కావలె అన్ని రకముల వస్త్రములు యీ దిగువ షాపులలో ధరలు సరసముగా దొరకును.

శ్రీ మహాలక్ష్మీ స్టోర్సు

వెంకటగిరీచీరలషాపు

ట్రంకురోడ్డు * నెల్లూరు.

(మరియు)

శ్రీ వెంకటలక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు * నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

—— విమర్శకుడు ——

రాఘవయ్యకు సానుభూతి

రాఘవయ్యా! మొన్న సిద్ధీపురంవద్ద జరిగిన దౌర్జన్యంనుండి నిన్ను రక్షించినందుకు భగవంతుని ప్రార్థిస్తున్నాము. ఈ దౌర్జన్యము పబ్లిక్ మీపట్ల ఎక్కువ ఆదరాభిమానాలను మాడగొనునట్లు చేసినది. మాకుకూడా నిన్ను మీరు చాల సన్నిహితులచేసినది.

ఏ. సి. రెడ్డికూడా యీ దౌర్జన్యాన్ని నిరసించడం, కాలకికి తాను వ్యతిరేకిని కానని చెప్పడం చంద్రారెడ్డిని ఆ ప్రదేశానికి పోవద్దని తాను సలహా యిచ్చాడని చెప్పడం యివన్నీ కూడా మిమ్మల బలపరుస్తున్నవి.

మీకు భగవంతుడు చిరాయురారోగ్యములనొసగి ప్రజాసేవకు ఎక్కువ అవకాశం కల్పించుగాక. మీలోగల ఈ స్వార్థాలు, శ్రీమయతను గా మారి మీ కార్యదక్షతకు తోహదపడుగాక.

సిద్ధిపురమువద్ద చేసిన దౌర్జన్య
పక్షం నైతికముగ దీనుడు దుర్బ్రె;
రామున సత్య శక్తి రాజిల్లజేసెరా
విశ్వదాభిరామ, వినరరామ

• • •

చంద్రారెడ్డి అరెస్టు

సిద్ధీపురం కూలీల నాయకుడు తెలూరు చంద్రారెడ్డి 27 తేది. కలెక్టరు బంగళాకువెళ్ళి, సిద్ధిపురం కూలీలకు భూములు సమంగా పంచకపోతే సత్యాగ్రహం చేస్తానని నోటీసుయివ్వగా, అప్పటే సర్కిల్ యిన్స్పెక్టరు అరెస్టుచేసి, సబ్ జైలులో వుంచిరి. కలెక్టరును దర్శించి అరెస్టు వివరాలడుగగా ఒక్క సిద్ధీపురం విషయంలోనేగాదు, యితర విషయాలనుగూర్చికూడా శాంతిభద్రతలకు భంగం కలిగించినందుకు అరెస్టుగావింపబడినట్లు చెప్పిరి.

చంద్రారెడ్డి
కమ్యూనిస్టుకాదు, కాంగ్రెసుతోపోదు
సోషలిస్టులందు చొప్పోడు
కూలివారి రెచ్చగొట్టుచు నుండురా
విశ్వదాభిరామ, వినరరామ

కమ్యూనిస్టువేత కాంగ్రెసు పైపూత
కూలివారి రెచ్చగొట్టునేత
ఇతని పక్షమేదో ఎవ్వరెరుంగురా!
విశ్వదాభిరామ, వినరరామ!

• • •

చంద్రారెడ్డి ఏ. సి. శిష్యుడు, అతనిమాట వింటాడు, అని యితరులనుకోడం పొరపాటు. ఆయనకూడా తనకు మించినోడు అనుకుంటాడు. అదికూడా పొరపాటభిప్రాయమే. అతనికి సరిపడితే వింటాడు, సరిపడకపోతే ధిక్కరిస్తాడు. అతనువస్తే సిద్ధిపురంపోలేదు అనుకుంటాము—కాని మొన్న సత్యనారాయణ వచ్చినప్పుడు తామురుకు పోవద్దంటే పోకుండా వుండినాడా?

అయితే యదార్థమిది. ఇతని తమ్ముడు వెంకయ్యకు ముఖ్యుడు. కావున ఏ. సి. కాదనలేడు.

కూలీలరాయబారం

సిద్ధిపురం షుమారు 200 మంది వ్యతిరేక కూలీలతో మన మూలపేట రాయబారనాయకుడు కుర్రల వెంకట్రామయ్య "చంద్రారెడ్డిని వదలండి, సిద్ధిపురం చేరండి" అనే నినాదంతో 28 తేది కలెక్టరు బంగళాకు రాయబారంవెడలి చంద్రారెడ్డిని వదలిపెట్టమని, భూములు అందరికి సమానంగా పంచమని కోరినారట. కలెక్టరుగారు చంద్రారెడ్డి అరెస్టుకు దీనికి సంబంధములేదని, భూములపంపకములో ఏర్పాటైపోయినదిగనుక యింకేమి మార్పు

చేయుటకువీలేదని, 19 తేది జరిగిన దౌర్జన్యానికి క్షమాపణచెప్పకొని - యికముందు యిలాంటి వాటికి పూనుకోనమని ఒక వ్రాతపూర్వకంగా హామీ యిస్తే, కూలీలకు యేర్పాటైన భూములు తాము వచ్చి పంచగలమని, లేనియెడల అనితిసి మరొకరికి యివ్వగలమని చెప్పారు.

తోగప్పా! ఛేనైన జవాబుచెప్పారయ్యా!

ఏ. సి. రెడ్డి రాజీనామా

రాజకీయ బాధితుల సలహాసంఘ సభ్యత్వన్నుండి రాజీనామా యిచ్చాడట దువ్వూరు చెరువు భూస్త్రీగా (షుమారు 300 ఎకరాలు) రాజకీయ బాధితులకు యిచ్చి, సిద్ధిపురం 200 ఎకరాలు కూలీలకు యివ్వవలెనని తాను మద్రాసువెళ్ళి పట్టుబడుతుండడం, ఆయనకు తెలియకుండా మీటింగుపెట్టి, సిద్ధిపురంలో 200 ఎకరాలు, దువ్వూరు చెరువు రాజకీయ బాధితులకివ్వ నిర్ణయించడం (దువ్వూరు చెరువు యింకా ఎత్తివేయబడలేదు.) అది ఆయన అభిప్రాయానికే వ్యతిరేకం కావడం యివే రాజీనామా కారణాలు.

ఇందులో సలహాసంఘసభ్యుడైన ఏ. సి. రెడ్డికి తెలియకుండా, పృథియభూమి ప్రవీణుడైన

> ## నెల్లూరు పౌరుల సభ
>
> ★
>
> నెల్లూరులో ఎలక్ట్రిసిటీ యిబ్బందులను గూర్చి చర్చించి, రేపు నెల్లూరుకు రానున్న మంత్రి భక్తవత్సలంగారికి నివేదించుటకు 1—10—50 తేది సాయంకాలం 5—30 లకు టౌనుహాలులో సభ జరుగును. పౌరులెల్లరు విచ్చేయ ప్రార్థన.
>
> —నేలనూతల సుబ్బరాయుడు
>
> కార్యదర్శి, రేట్ పేయర్సు సంఘం.

బొమ్మా శేషురెడ్డి తాను యిందులో ప్రవేశించి చిలిపిపనులుచేయడం మేమూసమ్మతించము. కాని మంచో చెడ్డో కార్యభారాన్ని నెత్తినవేసుకొని, దక్షతకలిగి చేస్తున్న ఏ. సి. రెడ్డి రాజీనామాను మేము ఏ మాత్రం అంగీకరించము. ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాము.

కమ్యూనిస్టుల అరెస్టులు

కొమరావారిపాళెం దాడి సందర్భంలో మనమాల సుబ్బరామరెడ్డి — గాదంశెట్టి శేషయ్య (తిరుమలమ్మపాళెం) లను అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది—

కొమరావారిపాళెం దాడిలో పాల్గొన్నారని శంకింపబడ్డ అజ్ఞాత కమ్యూనిస్టులు సంగదగోట పద్మనాభయ్య (పాట్టిపాళెం), పట్నం వేదాచలం మొదలియార్ (పల్లెపాడు), 23—6—1950 తేదీ తేగుంటపాడులో శెట్టి చంద్రారెడ్డి గారింట జరిగిన దొంగతనంలో సంబంధమున్నదని అనుమానింపబడ్డ కమ్యూనిస్టు జవరం పిచ్చిరెడ్డి, ముదివర్తిలో పాలిచర్ల సుబ్బారెడ్డిగారింట్లో వుండగా 23 తేది కోవూరు సర్కిల్, సబ్ యిన్స్పెక్టరు గార్లు అరెస్టుచేసిరి. ఆశ్రయమిచ్చిన సుబ్బారెడ్డిగారుమాత్రం పరారుచిత్తగించారట.

సుబ్బారెడ్డియింట్లో అట్టక ఓకటున్నదని, దానిపైవారు వుంటుంటారని, ఆరోజుకూడా దానిపైకి ఎక్కియుండగా వారు అరెస్టుగావింపబడ్డారని తెలుస్తున్నది.

ఒకేసారి ముగ్గురు అజ్ఞాత ప్రముఖకమ్యూనిస్టులను పట్టుకొనిన కోవూర్ పోలీసువ్యవస్థకు మా అభినందనలు.

• • •

19 తేది శకరుంపల్లెలో పట్టుబడ్డ కమ్యూనిస్టు రాఘవులు వెంకటేశ్వర్లు పైకెళ్ళనున్నాడని, రామమూర్తి వీరబ్రహ్మం (కొండూరు శెట్టి)కు అత్యంతమని, వెంకటేశ్వర్లు కొండగూరలో వుండగా అప్రమోజకుడుగా, అనామకుడుగా వుండినాడని, అతను యిటీవల పెదయిర్లపాడులో వుంటుండినాడని తెలుస్తున్నది.

డాక్టరు రామచంద్రారెడ్డికి మతిభ్రమణం

పాపం! ప్రతిభావంతుడైన, ప్రజలకు ఎక్కువగా వుపకరిస్తుండిన డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డికి తిరుగా మతి భ్రమణం రావడం, పీడితపోయేవారిపై దౌర్జన్యం జరపడం, తాను దెబ్బలు తినడం జరిగింది. ఇతనికి మతిభ్రమణంలో కూడా శేదలపట్ల ఎంత శ్రద్ధో చూడండి! మొన్న యీ పిచ్చిలోనే, ధర్మశాల హాస్పిటల్ ప్రక్క ఒక గుడిసెలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేదవానికి తన శ్రీలివుంగరం యిచ్చి మందుతీసుకోమన్నాడట. ఉపకారశీలియైన యీ డాక్టరుగారికి మస్థిమితం కల్గించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఎలెక్ట్రిక్ బల్బులు

గవర్నమెంటు ధర నిర్ణయించింది. కొట్లాదు అంగళ్ళలో స్టాకులు నిండిపోయివున్నవి కాని కలీజా అర్థాన్ని యింకా యివ్వలేదు. ప్రజలు పకీ యిబ్బందిని అధికార్లు గమనిస్తే బాగుంటుంది.

——

మంత్రుల కార్యక్రమం

——•——

అక్టోబరు 2 తేది:- ఉ॥ 2 గం॥లకు టౌనుహాలులో శ్రీ శకాల పట్టాభిరామరెడ్డిగారి పటవాలయు భవన సంస్థాపన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిచే—

సా॥ 4 గం॥లకు దర్గామిట్టలో క్షయ హాస్పిటల్ భవనానికి ఆరోగ్యమంత్రి రాజన్ గారిచే శంఖుస్థాపన. గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. భక్తవత్సలంగారుపన్యసిస్తారు.

సా॥ 6 గంటలకు భక్తవత్సలంగారి అధ్యక్షతన, గోపాలరెడ్డిగారిచే పరుసుపాకులో థర్మల్ స్టేషన్ ప్రారంభోత్సవం.

••• ••• •••

కౌమారభృత్య వైద్యశాలను సందర్శించుటకు 2 వ తేది మంత్రులను ఆహ్వానించి యున్నామని కమిటీ సభ్యులు - అభిమానులు ఆదినం సాయంకాలం 4 గంటలకు దయచేయమని స్థాపకులు శ్రీ శ్రీనివాసాచార్యులవారు కోరుచున్నారు.

——

నెల్లూరు జిల్లాలో గూడా ఆహార కొరత

——

నెల్లూరుకుగూడా తిండికి ఇబ్బందులు పట్టుకున్నవి. చిన్న గింజలు ఎగుమతి కేసి, యీ నాడు యితరులను దేబిరించి మనం తిండితినవలసిన స్థితివచ్చింది. మద్రాసు ప్రభుత్వం 10 వేల టన్నులు బియ్యం పెడితేనే జనవరి వరకు మనకు బువ్వ!

ఇది యిట్లావుండగా టౌనులో రేషన్ కార్డుల చెకింగ్ సరిగా జరపకనే, రేషన్ షాపులలో చెకింగు గాని కార్డులకు 26 తేదినుండి బియ్యం పెంగింపడంతో గగ్గోలు బయలుదేరింది.

ఆహారపరిస్థితిపరిశీలించుటకు నెల్లూరువచ్చిన సివిల్ సప్లయిస్ డిప్యూటీ కమీషనర్ శ్రీ అబ్దుల్ సుభానితో పత్రికా విలేకరులు యీ విషయం చెప్పకొనగా, యీరోజు (శుక్రవారం) నుండి రేషన్ షాపులుతీయించి, చెకింగ్ కాని కార్డులకు కూడా రేషన్ యిచ్చేందుకే ఏర్పాటుచేశారు.

——

> ## గోగినేని వెంకటసుబ్బయ్యగారి అస్తమయం
>
> ●
>
> గుంటూరుజిల్లా ఈ తేదు వాస్తవ్యులున్నా, జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులున్నా, రంగాగారికి ఆప్తబంధువేగాక, కు. డ. రక్షకుండా ఆయన ఆజ్ఞను శిరసావహిస్తుండిన ముఖ్య శిష్యుడున్నా అయిన శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారు గుంటూరు హాస్పిటల్‌లో 23 తేది చనిపోయినందుకు వారి కుటుంబానికి, వారి ఆప్తబంధుమిత్రవర్గానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.
>
> ఈ వెంకటసుబ్బయ్యగారు తొలి బి. ఏ. చదివిన విద్యార్థిపుడయ్యికూడా, రాజకీయ కార్యములందు ఎట్లనో, అట్లనే వ్యవసాయమునందు కూడా నిష్ణాతుడని, నాగలి చేతికి తీసుకొని, స్వయంగా సేద్యము చేసి మార్గదర్శకుడైన రైతు.

సంపాదక లేఖలు

కౌమారభృత్య వైద్యశాల నెల్లూరు

శ్రీ యేటూరు శ్రీనివాసాచార్యులవారు ప్రారంభించి నడుపుచుండు 'కౌమారభృత్య వైద్యశాల'లో నాకుమార్తె చిII రమణకుమారికి చికిత్సచేయబడి ఆరోగ్యమును పొందినది. వారి వైద్యశాలలో శిశువులకును స్త్రీలకును చికిత్స చేయుదురు. కొద్దికాలములో యీ వైద్యశాల పౌరుల ఆదరమున ఉన్నతస్థితికివచ్చి అందరు ఆరోగ్యలాభము పొందుదురని ఆశించుచున్నాను.

గిద్దలూరు లక్ష్మీనరసింహం,
బి. ఏ.; బి. యల్.
ప్లీడరు, నెల్లూరు.

☘ ☘ ☘

చెన్నూరు గుంటకట్ట

19—9—1950 శ్రీ జిల్లాకలెక్టరు దొరవారు మా గ్రామమునకువచ్చి, శ్రీ కొన్నా సుబ్బయ్యగారు దరఖాస్తు చేసియుండిన కొత్తగుంటను కట్టిబోవు ఆగుంటక్రిందగల మందిటికాల్వలను రెంటిని చూచినారు. పదరు గుంట కట్టమీదవుండిన బ్రహ్మాండమైన ఫలవృక్షములు చింతచెట్లను నరికించి తోసిన నాలుగు చెట్ల మొక్కలనుచూచి చెట్లను కొట్టించినందుకు అసమ్మతిని తెలుపుచూ యీ ప్రదేశము గ్రామానికి ప్రబలమైన పశువులకు రేటికపతి అనుకూలమైనదన్ని యీ భూమిని సాగుబడి చేయుటకు యీ చిల్లగుంటను భూస్వ వలెనంటే షుమారు ఆయిదు ఆరు వేలరూపాయలు ఖర్చు అగునన్ని అట్లు ఖర్చుపెట్టినను నాలుగు గరిసములు పెట్టుభూమి కాలేదన్ని అట్టి పెట్టుభూమిక్కినను దానివల్లవచ్చే వసూలు కి బహు స్వల్పమనిన్ని గ్రామ ప్రజలకు యిబ్బందిలేకుండా సేఖా జాబాయనికి దువ్వూరు గ్రామంలో మంచి దెబ్బ భూమిని యిప్పించిన దివ్యమైన మాగాణి భూమి కాగలదు అనిచెప్పి ఆటు గ్రామ ప్రజలను తృప్తిపరచి ఆటు దరఖాస్తుదారుని సంతోషపరచి తిధులను లేకుండా పొస్పించగలిగినందులకు ప్రజానకపొందిన ఉన్న తాత్కాలికకార్యము, శ్రీ జిల్లాకలెక్టరు గారికిన్ని మాయొక్క తాలూకా ఉన్న తాత్కాలిక శ్రీ సబ్ కలెక్టరు గారికిన్ని గ్రామ ప్రజలతరఫున అభినందనలు తెలుపుచున్నాను.

—పోతాను సుబ్బయ్య

భూముల విక్రయము

★

ఆలూర్పులోని క్రైస్తవ సమాజముల ప్రయోజనార్థము కోవూరు తాలూకా పులిపాడు గ్రామములోని సుమారు 1000 ఎకరముల చౌకీలు; బీళ్ళు, మాగాణికి ఉపయోగపడు భూములు విక్రయించబడును. బీళ్ళు మామిడి తోటలు; నాగళ్ళ కొన్ని చోట్ల మెరక ఉపయోగమైన ముక్కలు ఉండును. ఎట్టి ఎండ కాలమైనను యింకిపోనట్టి పెద్ద కపిలి బావులు సుమారు 70, 80 కలవు. 15—10—50 తేదీ బహిరంగముగా పులిపాడులో మధ్యాహ్నం 2 గంటల నుండి వేలము వేయబడును.

—: వివరములకు :—

రేబాల సుబ్బరామ రెడ్డి,

ప్రిథాకనిలయము.

నార్తురాజుపాలెం — నెల్లూరుజిల్లా

తెనాలి డిస్ట్రిక్టు ము॥ కోర్టులో
Bezwada Sub-Court File
S. C. 132 of 48 E. P. 118 of 50

ముక్కామల సోమసుందరరావు —వాది.
కూరంకేని బాలకోటయ్య —J. D. No. 1

వారంటుపు నోటీసు:- యీ సెంబరు వారంటుమలో 1-వ ప్రతివాదికి సేలునోటీసు నిమిత్తము 25—10—1950 తేదికి వాయిదా అయియున్నది. సదరు 1-వ ప్రతివాదికి ఆక్షేపణలున్న యెడల ఆ రోజు స్వయముగా కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలెను. లేనియెడల వ్యతిరేకముగా అతనిపరోక్షమందు తీర్మానించబడును.

—కర జానకిరామయ్యపంతులు- వాదిఅడ్వకేటు.

తెనాలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
Bezwada D. M. C. File
S. C. 1975 of 36 E. P. 188 of 49

నంబిగం వెంకటనారాయణ —వాది.
మహమ్మద్ యూసఫ్ సాహెబు —ప్రతివాది.

వారంటుపు నోటీసు:- యీ నెంబరులో ప్రతివాదికి సేలునోటీసునిమిత్తం 6—10—1950 తేదికి వాయిదాఅయియున్నది. ప్రతివాదికి ఆక్షేపణలు వున్నయెడల కోర్టుయెదుటహాజరై తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షమందు వ్యతిరేకముగా తీర్మానించబడును. —కర జానకిరామయ్యపంతులు వాదితరపు అడ్వకేటు.



వేములపల్లి

నరసరావుపేట తాలూకా వేములపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన గ్రామంలోని హిందూ ఎలిమెంటరీ స్కూలు ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చబడింది. ప్రారంభ ప్రక్రియను అవనిగడ్డ రేంజి సీనియర్ ఇన్స్పెక్టరు ఆఫ్ స్కూల్స్ గారు నెరపిరి. సాయంకాలం, వారి అధ్యక్షతన బహిరంగసభలో జూనియర్ ఇన్స్పెక్టరు, హెడ్మాస్టరు శ్రీ వెంకట కృష్ణమూర్తి, దేశభక్తుని కోటేశ్వరరావుగారలు ఉపన్యసించిరి.

ఈ పాఠశాలలో 12 మంది విద్యార్థులు, 4 గురు టీచర్లున్నారట!

—ఒక విలేకరి.

కేశవరం

19 తేది సాయంకాలం 5—30 గంటలప్పుడు బండారివారి యిండ్లు రెండు కాలిపోయినవి. సుమారు 5 వేల రూపాయలు నష్టమైంది. ఎవ్వరికీ ప్రమాదం సంభవించలేదు. కూడూరు కరణం శర్మగారికి ఇందు విషయమై తెలియజేయబడినది.

—ఒక విలేకరి.

గవురవరం

కావలి తాలూకా గౌరవరం గ్రామంలో క్రొత్త బ్రాంచి పోస్టాఫీసు స్థాపించబడింది.

రాజుపాళెం

ఈ నెల 11 తేదీ కావలి తాలూకా చినఅన్నలూరు మజరా రాజుపాలెం గ్రామంలో నిర్దయుడైన అగ్నిదేవుని అగ్రహానికిపాలై 75 యిండ్లకు పైగా కాలిపోయినవి. సుమారు రు 30 వేల నష్టం కలిగినట్లు అంచనా వేయబడింది పంచాయితీబోర్డు ప్రెసిడెంటు అత్యవసర సమావేశం జరిపి రు 200 లు గ్రాంటు మంజూరుచేసి, పేదలకు యింటికి 7 గజాల కోరా సప్లయి చేశారు. గ్రామ మునసబు శ్రీ బంగవరపు రాఘవరెడ్డిగారు పేదలకు మూడు రోజులు అన్నదానం చేసారు స్వైరైతులు వారి వారికి తోచిన సాయం చేశారు. ప్రభుత్వం ఇంత వరకు మొసలికన్నీరు కార్చింది. పేదలకు ఇండ్లు కట్టుకోడానికి నేల, తాటిచెట్లు ఇప్పించడం ధర్మం.

—బి లక్ష్మీనారాయణ.

సైదాపురం

22 వ తేదీ శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు బోర్డు హైస్కూలు భవనంలో విద్యార్థుల సారస్వతసంఘ ప్రసంగాలు పార్లమెంటు మెంబరు శ్రీ ఎ. శ్రీనివాసన్, యం. ఏ., గారి అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగినది. నెల్లూరు వెంకటగిరి రాజాగారి కాలేజి ఉపన్యాసకుడు శ్రీ వి. జానకి రామ్ గారు ఉపన్యసించారు. విద్యార్థులచే నాటికలు, బుర్రకథలు, వినోద ప్రదర్శనములు ప్రదర్శింప బడినవి.



సర్వతోముఖమైన అభివృద్ధితో సరికొత్త

మర్ఫీ రేడియో

అగమనము!

టి. ఎ. 152 మాడల్ రు 325/- మాత్రమే

సహజధ్వనితో సంగీతమునకు అమరత్వమును ఆపాదించు వెలకుమించిన గుణముగలది

అన్ని విధములైన గ్రామఫోనులు — రికార్డులు — పరికరములు నిరతమైనవి, చవకగాదొరకును — గ్రామఫోను రిపేర్లు మా ప్రత్యేకత.

అన్ని విధములైన ఎలెక్ట్రికల్ ఇన్స్టలేషనులు నిపుణముగా చేయగలము.

జనరల్ రేడియో కంపెనీ,

ట్రంకురోడ్డు — నెల్లూరు

వెంకటగిరి రేషన్ బాధ

వారానికి 4, 5 దినాలకు మాత్రమే రేషన్ ఇస్తున్నారు. అదీ ఒక్కసారిగా ఇవ్వకుండా వీలోజు కాలోజు ఇస్తున్నారు. అందులో, పల్లె పడుచులూడా ఒక్కరోజుకే ఇమ్మంటే, దండుకోడమెప్పుడు, దండుకోడమెప్పుడు? పోనీ మిషనుకు వేసుకొందామన్నా ఒక్క దినానికైన ఒక్క సేరు బడ్లను, మిషనుకు వేసుకోటం ఎట్లాగా సాధ్యమవుతుంది

అధికారులు ఈ కష్టాలు గమనించి వారం రేషను ఒక్కసారిగా ఇప్పించే ఏర్పాటు చేసి సాయపడవలసివున్నది.

—కోడూరు రుక్మిణమ్మ, జిల్లాబోర్డు మెంబరు.

పొదిలి

పొదిలి సర్కిల్ యిన్స్పెక్టరు జనాబ్ షేక్ కమాల్ అహమ్మద్ దొంగలను పట్టుకోవడంలో చురుకుగావున్నారు. 14 తేది రాత్రివేళలో అరితేరిన గజదొంగలు 6 మంది యానాదులను పట్టుకొన్నారు. పోయిన నెలలో రు 6 వేలు యిలాకా లింగన్నపాలెం, గంగపాలెంలో దొంగిలింపబడిన బంగారు వెండివస్తువులు, గుడ్డలు ఈ యానాదులదగ్గర దొరకాయి. దర్శి తాలూకా తంబళ్ళవారి అగ్రహారంలో దొంగతనం చేయబడ్డ బంగారు వెండివస్తువులను 3—9—50 తేదీ పుల్లనిపట్ల గ్రామంలో బోయవాళ్ళను పట్టుకొని వాళ్ళదగ్గర వాటిఅమాకీతీశారు. సర్కిల్ ఇన్స్పెక్టరుగా కమాల్ అహమ్మద్ గారు వచ్చినప్పటి నుంచి దొంగల ఆటసాగటంలేదు.

షేక్! పోలీసువారంటే అట్లా వుండాలి.

ఒంగోలు తా॥లో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

—●—

నివారణకు కాంగ్రెస్ వాదుల చర్చ

ఈ నెల 11 తేది మైనంపాడులో జరిగిన కమ్యూనిస్టుదాడివలన తాలూకా ప్రజలలో గలిగిన కలవరం మూలంగా, కమ్యూనిస్టుల పనిముట్లలో గ్రామాలలో తీసుకోవలసిన చర్యలనుగూర్చి ఆలోచించుటకు శ్రీ గోరంట్ల సుబ్బరాయుడు గారి అధ్యక్షతన ఒంగోలులో 25 తేది ఒక సమావేశం జరిగింది. కమ్యూనిస్టుల రాక్షసకృత్యానికి గురియైన మండ్లమూరి రామలింగంగారి మరణానికి, శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి ఆస్తి హానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

శ్రీ దాచిన సుబ్బారావుగారు కమ్యూనిస్టుల ఎత్తులనుగూర్చి ముచ్చటించిరి. శ్రీ నాగినేని విజయరామరాజుగారు యీ సమావేశంతేనే నిర్ణయాలను అమలు జరుపుటలో శక్తికొలది కృషి చేస్తానని చెప్పారు. పరిశీలించుటకు ఉపన్యసించిన తీర్మానముల యొక్క తీర్మానములు ఆమోదింపబడినవి.

ఆయా గ్రామాలలో దాగియున్నటువంటిన్నీ కమ్యూనిస్టుల కార్యక్రమములతో సంబంధము కలిగియున్నటువంటి వారందరిని, ఆయా గ్రామములవారు తెలుసుకొంటూ తక్షణచర్యకైన వివరములను ప్రభుత్వమునకు, తాలూకా కాంగ్రెసు సంఘమునకు తెలియజేయవలెననియూ,

కమ్యూనిస్టులు చేయుచున్న దాడులు స్థానికంగా జరుగవలసిన నిలంపుకు సుద్దపారపాటు, త్వరలో కొంత భూభాగమైన తమ స్వాధీనములోనికి తెచ్చుకొనుటకుద్దేశించిన వారిలక్ష్యమే యీదాడులకు ముఖ్యకారణమని ప్రజలు, ప్రభుత్వము గుర్తించి, తదనుగుణ్యముగా కమ్యూనిస్టుల నణచుటకు కృషి చేయవలయుననియూ,

ఆంధ్రదేశములో కమ్యూనిస్టు హత్యలు దాడులమూలకంగా ఏర్పడిన పరిస్థితులను తెలుసుకొనుటకు ఆంధ్రదేశమునకు స్వయముగా విచ్చేయవలెనని ఇండియా డిప్యూటీమంత్రి సర్దార్ వల్లభాయి పటేలుగారిని కోరుచూ,

కమ్యూనిస్టులు సంచరించుచున్న ప్రాంతములలో ప్రజలకు ధైర్యము, రక్షణ కలిగించుటకు జిల్లాకలెక్టరు ఏర్పరచిన కమిటీవారిని ఒంగోలు తాలూకాలో పర్యటించవలసిందిగా కోరుచూ,

బైపాలరావూరు, పమిడిపాడు, దుద్దుకూరు, మైనంపాడు మొదలైన గ్రామాలలో అక్టోబరు 2 వ తేదీనుండి 2 నెలలు సేవాదళ శిక్షణ శిబిరములు నడిపించుటకున్నూ.

ఈతాలూకాలో కమ్యూనిస్టులకు సంబంధించిన అన్నిశ్యవహారములలో ప్రజలకు ప్రభుత్వమువారికి సహాయపడుటకు, (1) శ్రీ కొత్తపల్లి దశరథరామయ్య, (2) నాగి విజయరామరాజు, (3) నాదెండ్ల వెంకటేశ్వరరావు, (4) వున్నమరల కోటయ్య, (5) నాగినేని వెంకయ్య, (6) గట్టు కోటేశ్వరరావుగార్లను ఎన్నుకొనడమైనది.

—సి. వి.

సాగు, మురుగు సౌకర్యములు

—•—

శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్య గారి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారీ విధంగా ప్రకటిస్తున్నారు.

మనరాష్ట్రంలో ఆహారసమస్య చాల ప్రధానమైనది. అధికాహారోత్పత్తికై ప్రజలు, ప్రభుత్వము సహకరించుకొని, కృషిచేసి కరువు బాధను తొలగించుకోవలసిన బాధ్యతవున్నది. క్రొత్త ప్రాజెక్టుల నిర్మాణము ఇప్పట్లో సాధ్యంకాక పోవచ్చు ప్రస్తుతం సాగుఅవుతున్న ఏరియాలోనే సాగు, మురుగు సౌకర్యములులేక ప్రతి సంవత్సరం కొన్ని వేల యకరములు పంట నష్టపడుతున్నది. ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించిన కొద్ది వ్యయంతో చాల పంట పండించే నావకాశం కల్గించవచ్చును.

(1) సాగుసౌకర్యములు:- పూర్వం ఎప్పుడో కొలత ఏరియాకు తీర్మానబడిన పంటకాలవలు, సాగుపెరిగినప్పటికి అలానేవున్నది. అందువలన చివర సాగులు పూర్తికాక పంటనష్టపడుచున్నది. ఇట్టి కాల్వలు తూములువెంబడి మధ్య హెడ్ వెడల్పుచేసి నీటి సౌకర్యం కలిగించాలి.

(2) పెద్దకాల్వలు సక్రమంగా వున్నప్పటికీ తూములు పాతబడిన సెలలో శ్రేణపోవడం వినిమయముగుట్టి తూములు పెద్దవిచేయడం మూలంగా పల్లంలో సాగులుపొట్టి కాక కొంత పంట నష్టమగుచున్నది.

(3) ప్రతిసంవత్సరం కాల్వ మరమ్మతులు

—కొనసాగింపు 12 వ పేజీలో

చిత్ర జగత్

(8-వ పేజీ కొరవ)

ఆమెరికానాటులో...

అమెరికాదేశంలో 380 పర్మనెంట్ థియేటర్లు 800 టూరింగ్ సినిమా హాల్ లు వున్నాయి. అనగా పరాధీనమైంచి వుండేటట్టే ఆమాత్రమైనా పేరిషకులున్నారు. పైగా దక్షిణాదిలో ఎక్కువ మంది సినిమాలు చూస్తారు. తర్వాత మహారాష్ట్ర దేశం, పంజాబ్ రాష్ట్రం వస్తాయి.

ప్రభుత్వం పొందే లాభం

"ప్రొడ్యూసర్ కష్టపడి సంపాయించే డబ్బులోనుంచి ఎక్కువభాగం ప్రభుత్వమే హరించేస్తూంది. ఉదాహరణకు మాటికి 20 వంతులు గేటు వసూళ్ళలోనుంచి ప్రభుత్వం పొందుతున్నది. ప్రొడ్యూసరుకు వచ్చేది మూడో వంతే! ప్రొడ్యూసరుకు ఖర్చుపెట్టిన అసలైన తిరుగురాక ముందే లాభమేమిటి - అసలు పెట్టిన డబ్బుయినవస్తుందా లేదా అనేకంక తీరకముందే వాడి ఆదాయంలో నుంచి మూడింట రెండువంతులు ప్రభుత్వం లాగేసుకొంటుంది!

పన్నుభారము...

"వినోదమిచ్చే పరిశ్రమ పెత్తన మోయలేని బరువెందుకో? కూడు. గుడ్డ. ఇల్లు - అనేమూడు ప్రధాన అవసరాల విషయంలో ప్రభుత్వం ఎంత బాధ్యతవహిస్తున్నదో అంత బాధ్యతా ఈ వినోదమనే అవసర విషయంలో కూడా వహించవలెదా?

"పన్నులు కొంత తగ్గించితే ఎక్కువ మంది ప్రజలు చూడటం ఎక్కువసార్లు చూడటం సాధ్యపడుతుంది కదా?"

వాసన్ వివరించిన విషయాలు కరతలామలకంగా వున్నాయి. విస్తృతమైన దృష్టితో ప్రతి అంశాన్ని తేటతెల్లంగా తెలియజెప్పగల వాసన్ భారత ఫిలిం నిర్మాతలలో ప్రముఖ స్థానం పొందగల్గడంలో ఆశ్చర్యమేముంది? ఆయన అడుగుతున్న ప్రశ్నలు ప్రభుత్వం పర్యాలోకించక తప్పదు. పన్నుల విషయంలో న్యాయబద్ధమైన ధర్మ సమ్మతమైనమార్గం అవలంబించ తీరదు.

—'ఆమంచర్ల'

బలరామయ్యగారి "శ్రీలక్ష్మమ్మ"

"శ్రీలక్ష్మమ్మకథ" పై మద్రాసుప్రభుత్వం విధించిన నిషేధాన్ని రద్దుచేస్తూ ప్రకర్శనీయమని నిర్ణయించు కొత్త సర్టిఫికేటును ఇవ్వవలసిందని కోరుతూ ప్రతిభాపిక్చర్సు అధిపతి శ్రీ ఘంటసాల బలరామయ్యగారు పై కోర్టులో దాఖలు చేసిన కేసువిషయంలో హైకోర్టు తీర్పు చెప్పింది.

పెన్నారు బోర్డువారు బలరామయ్యగారి దరఖాస్తును సినిమాటోగ్రాఫ్ రూల్సు ప్రకారం పరిశీలించలేనిదిగా ప్రభుత్వం అదేశించుటకు విశ్వ యించినదనకు, దరఖాస్తుదారుని (బలరామయ్యగారు) స్వాధీనంలోవున్న సెంటివ్, పాజిటివ్ కాపీలను పరిశీలించి సర్టిఫికేటు ఇచ్చేప్రకారం ఫిలిం సెన్సారువారినాదనే వుంటుంది; కనుక దరఖాస్తుదారుని ప్రశ్నలనుగూర్చి పర్యాలోకించవలసిన అవసరం లేదని న్యాయమూర్తులు జడ్జిమెంటు చెప్పారు.

ఈ కేసుకు సంబంధించిన కథ పాఠకులకు తెలిసినదే. "శ్రీలక్ష్మమ్మకథ" ను సెన్సారుబోర్డు వారు పరిశీలించి అక్షేపించిన కొన్నిభాగాలను కత్తిరించివేసిన తర్వాత ఆ చిత్రానికి సర్టిఫికేటు ఇవ్వబడింది. సిక్కురు ఆడుతుండగా ఏప్రిల్ 17 తేది మద్రాసు పోలీసుకమీషనర్ దానిప్రదర్శనను సస్పెండుచేయడం, అమీదట ప్రభుత్వం ఏప్రిల్ 24 తేది "నిషేధ" ఆర్డరుజారీచేయటం జరిగింది. కానీ నిషేధించబడిన భాగాలు ప్రదర్శింపబడినట్లు జిల్లాల నుంచివచ్చిన అభియోగాలను ఆధారంచేసుకొని ప్రభుత్వం ఆ చిత్రాన్ని జూన్ 14 న పూర్తిగా నిషేధించారు.

ఈ ఉత్తర్వును ఆక్షేపణగా బలరామయ్యగారు హైకోర్టులో దావావేశారు. బలరామయ్యగారితరఫున శ్రీ అల్లాడి, శ్రీ రాఘవరామశాస్త్రి శ్రీ కె. వెంకటరమణ గారలు న్యాయవాదులుగా పనిచేశారు.

"శ్రీలక్ష్మమ్మ" కు 6 లక్షలు ఖర్చయిందని దానికిగాను 3 లక్షలు మాత్రం ఆ కొద్దికాలంలోనే వసూలైందని బలరామయ్యగారు దరఖాస్తులో పేర్కొన్నారు.

బొంబై సినిమా ఉద్యోగుల సమ్మె

★

బొంబాయి కస్తూరినిండియా థియేటర్లలో పనిచేసే ఉద్యోగులు ఆగస్టు 20 తేదీ ప్రారంభించిన సమ్మె ఇంకా సాగుతూనేవుంది. ఒక అపరేటరును డిస్మిస్ చేసినందువల్ల సమ్మె ప్రారంభమైంది. దీనిమూలంగా ఆ ఏడు సినిమాహాలులకు విపరీతమైన నష్టం కలుగుతున్నదనీ, వేరే పనివార్ల చేత సినిమాలు నడిపించడంవల్ల మిషన్లు పాడైపోతున్నవని, అనేకసార్లు ప్రదర్శనలు నిలిపివేయటం కూడా జరిగిందని 'జనత' పత్రిక వ్రాస్తున్నది.

ఉత్తర బొంబాయి సినిమా ఉద్యోగులు సానుభూతి సమ్మెను ప్రకటించారు.

కంచెలు యిజారాకు తీసుకోవద్దు

జమీన్ రద్దు చట్టము అమలుకురాగా గ్రామ కంచెల యిజారా పద్ధతి రద్దు చేయబడెనని గడచిన సంవత్సరం మే మెంతో ఆంధ్రోళన జరపగా కంచె వేలములను ప్రభుత్వం ఆపింది. మరలా యీ సంవత్సరం వేలములు జరుపుటకు కోర్డు వారు వుత్తర్వు యిచ్చిరి. యిది జమీన్ రైతులకు తీరని అపకారం. యీ కంచెవేలము పద్ధతిని రద్దు చేయించుటకు మేము మరలా కృషి చేయుచున్నాము. యీ లోపల రైతాంగం ప్రలోభాల మాటలలోపడి, పోటాపోటీలుపడి యిజారాకు తీసుకొనవద్దని ప్రార్థన. అప్పుడే యితర గ్రామాల వారు తినకిష్టమొచ్చినన్ని కంచెలను హెచ్చుపాటపాడి తీసికొని, ఆ గ్రామస్థుల బెదరించి బాధపడాలని చూస్తున్నారు. వీరికి బుద్ధి చెప్పుటకు గ్రామ రైతాంగమంతా ఐక్యంగావుండి పోటీలు పడవద్దు. ఏ గ్రామకంచె ఆ గ్రామస్థులకే, గడచిన ఫసలీ మొత్తాలకే, ఆ గ్రామ రైతుల యిష్టం దుల గనుసరించి యివ్వాలని ప్రభుత్వ ఆదేశం చెందిగాని యితర గ్రామస్థుల పెత్తనమేమి వుండదు. గనుక మేము చేసే యీ కృషికి మీ తోడ్పాటునివ్వ, సహాయపడండి. ప్రభుత్వం అంత్య వుత్తర్వుల నిచ్చునరకు ఆయా గ్రామస్థులు ఆ గ్రామ కంచెలలో పశువుల మేపుకుంటూ వుండేది. ప్రభుత్వం మన న్యాయమైన వాదన వినక పుల్లరి యిమ్మని వుత్తర్వు యిస్తే అదాదు పుల్లరి తప్పదు గాన, యీలోపల శాంతముగా వుండ ప్రార్థన.

— రావిపాటి మహానంద
కార్యదర్శి నె. జి. జ. రై. సం.

మైనరు ఇనాములకు రైత్వారీ పట్టా ఇప్పించుట చట్ట సమ్మతం

విశాఖజిల్లా రైతు నాయకుడు శ్రీ కె. హరికృష్ణ చౌదరిగారు యీ క్రింది విధంగా ప్రశ్నిస్తున్నారు

1802 వ సంవత్సరపు పర్మనెంటు సెటిల్మెంటు 25 వ రెగ్యులేషను 12 వ సెక్షను ప్రకారం ఇనాములిచ్చుటకు జమీందార్లకు అధికారం లేదు. అలాఇచ్చినా చెల్లనేరవు. 1908 మద్రాసు ఎస్టేటు ఆక్టు ప్రకారం ఇనాందారు భూస్వామి గాని, రైతుకాదు. కాబట్టి మైనరు ఇనాములు జమీందారుచే ప్రత్యేక వ్యక్తులకు యివ్వబడినవి. ఇవి ఇనాముఎస్టేటుభాగం క్రిందకురావు. పర్మనెంటు సెటిల్మెంటు తౌలూకు ఎసెస్మెంట్యొందు (జమీందారీ తౌలూకు రాబడి ప్రకారం పన్ను విధింపబడిన భూమి.)

1859 సంవత్సరపు ఇనాం రూల్ 17 ప్రకారము కూడా కేవలం ఇనాములు చెల్లనేరవు అని రిజ్యూమ్ చేయబడినవని ఉన్నది. రూల్ రెండవ క్లాజులో దర్మి ... ఇనాములనుగూర్చి ఆలోచించవలసి ఉండునని ఆంక్షము ఉన్నంత మాత్రాన అది ఆధారంగా తీసుకొని జమీందారు ఇనాందార్లవద్ద శిస్తు వసూలుచేయుటం కేవలం అన్యాయం, చట్టవ్యతిరేకం అయివున్నది. ఆ ఇనాందార్లవద్ద జిరాయితీ శిస్తు వసూలుచేసినచో సాగుచేస్తున్న రైతుకు అనాదినుండి ఉన్న కుడివరం హక్కు రద్దు అవుతుంది. రద్దు చట్టమువల్ల రైతుకు కుడివరం మేలువరంహక్కులు సంక్రమించుటకు బదులు రెండుహక్కులు రద్దుఅయ్యే దురవస్థ సంభవిస్తుంది. కాబట్టి సాగుచేస్తున్న రైతువద్దనే శిస్తు వసూలుచేసి దర్మిలా ఇనాములు రద్దుబిల్లు అమలుపర్చి రైతురొక్క న్యాయమైన హక్కును కాపాడేబాధ్యత ప్రభుత్వంపైనఉన్నది

1859 లో ఇనాం రూల్సు చేసినపుడు 1-1-1859 నాటికి 50 సంవత్సరాలు ఇనాందారుకు అనుభవం అయివున్నయెడల ఆ ఇనాములు పైసలాయితీ చేయ వలసి వుంటే వున్నది అయితే 1802 నుండి 1859 కి మధ్యకాలం 57 సంవత్సరములు; అందువల్ల 1802 నుండి 1859 వరకుగల మధ్యకాలమున ఇవ్వబడిన ఇనాములు పైసలాయితీ చేయబడదా? లేదా? అన్న సమస్య ఉత్పన్నము కాకుండా ఉండటంచేతనే 17రూలు రెండవక్లాజు ప్రాయబడి వున్నది.

పై ప్రకారము పైసలాయితీ చేయబడకుండా నిలిచివున్న మైనరు ఇనాములకు రైత్వారీ పట్టా ఇప్పించడమే చట్ట సమ్మతమైనది. ఇనాందార్లకు అవసరమని తోచినయెడల ప్రభుత్వము నష్టపరిహారము ఇవ్వవచ్చును.

రైతు పంచాంగం

దేశస్థితి

రవి, బుధ, శుక్ర). శనులయందు కుజ సంచారము. ఇట్టియందుకు ప్రపంచము వైషమ్యముల ప్రబలి కల్లోలములు కలుగవచ్చును

వర్షవిచారణ

సెప్టెంబరు 27 తేది మొదలు అక్టోబరు 11 తేది వరకు భాద్రపదకృష్ణపక్షము. యీ పక్షములో వర్షము తేలికపాటుగా కురియవచ్చు. వ్యవసాయదారులకు కష్ట ముల ధికముగ నే యుండును.

కృషి ప్రభాతము

అక్టోబరు 8 తేది మొదలు డిసంబరు 24 తేది వరకు శుక్రమౌఢ్యము శుభ కార్యములు నిషిద్ధము. అక్టోబరు 1 తేది మొదలు 9 తేది వరకు

సూర్యోదయాస్తమయములు

ఉదయం.	అస్తమయం.
గం-ని	గం-ని
5-52	5-52

తిథులు

30	శని	చవితి	పగలు	2.30	గం. లకు
1	ఆది	పంచమి	రా॥	4.36	,,
2	సోమ	షష్ఠి	,,	6.39	,,
3	మంగళ	సప్తమి	రాత్రి	3.31	,,
4	బుధ	అష్టమి	,,	10.1	,,
5	గురు	నవమి	,,	11.9	,,
6	శుక్ర	దశమి	,,	11.41	,,

—ముమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

నెల్లూరు సబార్డినేటు జడ్జికోర్టులో

O. S. No. 206 of 50

(1) సోమిశెట్టి శేషయ్య (2) సూరా లింగారెడ్డి (3) పూచా పెదమాలకొండయ్య (4) మలిశెట్టి చినరామమూర్తి ... —వాదులు.

(1) Anamasamudrampet Estate represented by the managing trustee Janab Mahammed Khaja Mohaiddin Saheb (2) మబ్బు పోలయ్య (3) తోడెద్దుల గురవయ్య (4) మబ్బు చెంచయ్య (5) పిడుగు వెంకటసుబ్బయ్య —ప్రతివాదులు.

ఇందుమలన ఆత్మకూరు తా॥ పెదప్పపురం & చినప్పపురం గ్రామస్థులకు తెలియచేయడమేమనగా:- యీ నెంబరువారు లు తమ కిష్టపడయున్న పెదప్పపురంచెర్వు ఆయకట్టుక్రింద భూములవుంచే అందరి రైతుల తర్ఫునయున్న representative capacity తో యీ దావా జరుపుటకున్ను, మరియు యీ దావాలో 2 to 5 ప్రతివాదులను మాత్రం పార్టీలుగాచేర్చి వారిని వారితర్ఫునయున్న చినప్పపురంచెర్వు ఆయకట్టుక్రింద భూములవుంచే అందరి రైతులతర్ఫునయున్న representative capacity తో యీ దావా జరుపుటకున్ను వుత్తర్వులు యిప్పించవలెనని యీ వాదులు చేసుగా పిటీషను దాఖలుచేసుకొని వున్నారు గనుక యిందునిమిత్తమై ఆక్షేపణలు గల వారు 31-10-50 తేదీనాడు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై కోర్టువారితో మనవిచేసుకోవలెను. లేనియెడల సదరు పిటీషను వాదులకోర్కెమేరకు విచారించి తీర్మానించబడును.

—కె. మాలకొండయ్య—వాదులవకీలు.

జమీన్ రైతు

సంవత్సరం చందా	10-0-0
అర్ధ సంII రం చందా	5-0-0

జోగీంద్రనాథ్ మండల్

[1వ పేజీ తరువాయి]

అయినా 'నేను యిచ్చట గౌరవనీయులైన జోగీంద్రనాథ్ మండల్ గా మాట్లాడటంలేదు నేను ఒక సాధారణ పౌరుడుగా వుపన్యసిస్తున్నానని సూచనలు, పత్రికలు గమనించగోరుతాను' అని ఆయనన్నాడు. నిర్మొగమాటపు మాటలకు, సభకు హాజరై యుండిన యిండియా హైకమీషనర్ డాక్టర్ సీతారాం కూడా నివ్వెరపొయ్యాడు.

సమావేశం ముగిసిన తర్వాత, రివతో నేను ప్రత్యేకంగా కలుసుకోవాలని వున్నదనగా మండల్ ఒప్పుకొన్నాడు. మండల్ సిటీ కలకలానికి ఆయుదు మైళ్ల దూరాన వున్న క్లిఫ్టన్ లో వుంటున్నాడు. డాక్టర్ సీతారాం కూడా దామోదర్ మహల్ నుండి మారి క్లిఫ్టన్ లోనే, మండల్ యింటికి రెండుకండల గజాల దూరాన వుంటున్నాడు. కరాచీకి ఆగ్నేయంగా, సముద్రతీరాన ఒక దీవిగావుండే క్లిఫ్టన్, యిప్పుడు స్వర్గంగా తయారైంది. దేశవిభజనకు ముందు దొంగలకు, మరాఠీ (సిగోలువంటివారు) లకు స్థావరంగా వుంటూ కరాచీ పాలించిన భరతీయులుగాని, ఒంటెలుగాని పోనుకూడా యోగ్యంగాలేని ఆ దౌర్భాగ్యపు ప్రదేశం, నేడు విదేశ రాయబార కార్యాలయాలకు సుప్రసిద్ధనిలయమైంది!

సాయంత్రం 6 గంటప్పటికల్లా మండల్ గేట్ దగ్గర తయారుగా చేరాను. కాపలివున్న పోలీసు ఏమి ప్రశ్నల్లు వెయ్యకుండానే నాకు ప్రవేశం కల్పించాడు. నేను ఆయన భవనంలో ప్రవేశించాను క్రింద ఆయన వంటవాడు, అవును, నౌకరు, ఒక మేక తప్ప మరెవ్వరూలేరు! అది వారం కాబట్టి ఆయన అంతరంగిక కార్యదర్శి కూడా లేడు. చురుకైన ఆ బెంగాలీ వంటవాడు నా విజిటింగ్ కార్డును మిద్దెమీదవున్న మంత్రి దగ్గరకు తీసుకపొయ్యాడు. ఇంతలో నేను గోడలు, ఫర్నిచర్ను పరిశీలిస్తూ ఒక సోఫాలో వాలాను. అందరు మంత్రుల వలనే మండల్ భవనం కూడా మంచి తివాసీలతో అలంకరింపబడింది. మంచి భావ చిత్రాలు నాలుగు గోడలకు తగిలించబడి వుండినవి. ఆ నాలుగు మాత్రం చూడకుండా వదలదలచినవి కావు. 'Hunters and Hunted' "Exile from Paradise" "bitte tears" "Yes- men and Vita- men యివి నాలుగు మండల్ భవనానికి శోభను కూరుస్తున్నవిగాని, దురదృష్టవశాత్తు ఆ చిత్రకారుని భావం నేనర్థం చేసుకోలేకపొయ్యాను.

"ఈ నగరంలో ఎంతకాలాన్నుండి వుంటున్నావు?" అని ప్రశ్నించాడు శ్రీమండల్ నన్ను సంభాషణకుపక్రమిస్తు...... "చాలా సంవత్సరాలనుండి......" అని వాక్యం పూర్తిచేయకుండానే "బహుశా మీకు జ్ఞాపకముండవచ్చు. ఇదే సందర్భంలో (శ్రావణ పౌర్ణిమ) పుస్మానాబాద్ సమావేశంలో మూడు సంవత్సరాలక్రితం మిమ్మలను కలుసుకొన్నాను" అని అన్నాను.

జ్ఞాపకమున్నట్టుగా తలవూపాడు ఆయన.

"దురదృష్టవశాత్తు కరాచీ హిందువులమైన మేము మిమ్మలను చాల కాలానికిగాని గుర్తించగలుగలేదు. మరీ చెప్పవలసివస్తే మిమ్మలను బాయ్ కాట్ చేశాము..." అని మా సంభాషణ కొనసాగించాము. మండల్ తిన్నగా నవ్వాడు.

555 సిగరెట్ కాల్చిన అప్పుడప్పుడు కొన్ని సెకండ్లుకప్పు మండల్ రెండుగంటలసేపు మాట్లాడాడు. నాకు ఒక సిగరెట్ యిచ్చాడు. నేను 555 కాల్చేవాణ్ణి అయినా, మండల్ సిగరెట్ ఏదో ప్రత్యేకంగా వుంది.... మంత్రిగారి 555 కాబట్టి కాబోలు! మా సంభాషణసాగిన రెండు గంటల్లో భూగోళంలో జరిగే ప్రతి చిన్న విషయం- కాశ్మీర్ నుండి కొరియావరకు కరాచీ నుండి చిట్టగాంగ్ వరకు... అన్ని సమస్యలు చర్చించాము. అయితే ఆ సంభాషణంతా చిత్రీకరించవలసినవి కావు. మేము హిందూ స్నానఘట్టం హాజీబ్రిడ్జివద్ద జరిగే శ్రావణ పూర్ణిమోత్సవానికి హాజరు కావలసివున్నందున, మేమిద్దరం కారులో బయలుదేరాము మండల్ మంచి మాటకారి. మతం, రాజకీయాలు, సైన్సు మొదలు అంబేద్కర్ బౌద్ధమతాభిమానం వరకు ఏవిషయం పైనైనా చక్కగా మాట్లాడగలడు. కారులో పోయ్యేటప్పుడు. బౌద్ధమతాన్నిగూర్చి తాను చాల పుస్తకాలు చదువుతున్నట్టు మండల్ చెప్పాడు. నేటి భారత రాజ్యాంగ నిర్మాణ దృష్ట్యా, హిందూసంఘంలో నిమ్న జాతులసంఘం ఒక భాగంగావుండేదానికంటే, క్రొత్తమత అల్పసంఖ్యాకవర్గానికి మంచి రాజకీయభావివుంటున్న దేమోనన్న అంబేద్కర్ అభిప్రాయాన్ని మండల్ దృష్టికి తేగా, ఆయన ఒక చిరునవ్వునవ్వి, బౌద్ధ వాఙ్మయాన్ని తాను చదవడం, దాన్నిగూర్చి తెలుసుకోడానికేనని అన్నాడు.

ఇక్కడ జరిగే శ్రావణ పూర్ణిమను గూర్చి రెండు ముక్కలు చెబుతా. సింధు గ్రామస్తులు ఆ రోజు పవిత్ర సింధు నదికి పోయి, కొబ్బరి కాయలను అందులో విడిచిపెడతారు. కరాచీలో వున్న మేము మాత్రం సముద్రానికి పోయేది అలవాటు. ఈ పండుగ, సోదరసోదరీల మధ్యగల సుహృద్భావసంబంధాన్ని ప్రస్ఫుటం చేయుటకు వుద్దేశించబడింది. ఈసందర్భంలో అక్కచెల్లెండ్రు వారి సోదరుల మణికట్టుకు తోరణం కడ్తారు. ఒక దురదృష్టం ఏమిటంటే, కరాచీ సోదరుల యీ అభిలాషను తీర్చగలిగిన సోదరీమణులు లేకపోవడం. ఎట్లయినా, సోదరీమణుల బదులు, సోదరులే కార్యాన్ని ఆ రోజు నిర్వర్తించారు.

(కాపీరైట్)

స్వీకారము

శ్రీ వేణుగోపాల శతకం

రచన:– శ్రీమతి పెమలల్లి జయలక్ష్మమ్మ. రాపూరు, నెల్లూరుజిల్లా - వెల తెలియదు, ప్రతులకు రచయిత్రికే వ్రాయాలి.

'శ్రీ వేణుగోపాలకా' ను మకుటంతో భక్తి, జ్ఞాన, వైరాగ్యభావాలతో నిండిన హృదయంతో, ఈ శతకం వ్రాయబడింది. శైలిధారాళము, పదగుంఫనము సరళము.

* * *

ఛాయ:— తెలుగుమాసపత్రిక; ఎడిటర్ శ్రీ డి. సూర్యభగవాన్లు కార్యాలయం–131. టి. హెచ్. రోడ్డు, మద్రాసు 21. సంచికవెల ఒకఅణా, సాలుసరిచందా ఒకరూపాయ.

ఆగష్టు 15 వ తేది వెలువడిన "ఛాయ" తొలిసంచిక మాకార్యాలయంచేరింది. నాలుగైదు చిన్న వ్యాసాలతో, బొమ్మలు ముఖచిత్రంతో 1/16 క్రౌను సైజులో 20 పేజీలపుస్తకంగా వెలువడింది.

* * *

కర్మయోగ శాస్త్రసంగ్రహము. రచయిత: కీ|| శే|| శ్రీ తెం కపల్లి సుబ్బరామయ్యగారు. వెల ఎంతైనదీ తెలియదు ప్రాప్తిస్థానం–టి. యస్ వాస్, అధ్యక్షుండాలవిధి, నెల్లూరు.

తిలక్ మహాశయునిచే విరచితమైన కర్మయోగ శాస్త్రమును సంగ్రహపరచి, పఠనా సౌలభ్యముకొరకు, దానియందలి ముఖ్యవిషయములను గైకొని ఈ గ్రంథము వ్రాయబడినది.

కొవ్వూరు ప్రిన్సిపల్ డి|| ము|| కోర్టులో రాజమండ్రి D. M. C. O. S. 91 of 49

Kovvur D. M. C. E. P. 94 of 50

మస్నీలాల్ సావ్కారుకు —వాది.

శ్రీరామ వరప్రసాద రైసుమిల్లు and పరిభాష్ Oil Works – Represented by its Managing partner పసల సూర్యచంద్రరావు వగయిరా —ప్రతివాదులు.

వేలంవాయిదా 24–10–50 తేది.

యీ డిక్రీలోతీగాను ప్రతివాదులు గా|| గాజుల్లి కూడెం గ్రామములోని "పరిభాష్" అనే పేరుగల బిల్డింగులు దాని విద్యుత్తులు – పెండాల్స్, శ్రీరామ వరప్రసాద రైసుమిల్లు and పరిభాష్ Oil మిల్లు దానికి సంబంధించిన యావత్తు వస్తువులన్నూ పై కోర్టువారిచేత 24–10–50 తేది వుదయం 10 గం||లు ఉన్నాయని వేలంజరుగును. పాటవివరంలు వేలంకైములో అమీనాగారిచట్ట తెల్సుకోవలెను. —ఆర్. సూర్యనారాయణ, డి. హెచ్. అడ్వకేటు.

వీటా ** అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతర క్తప్రదరము–బుగుకూలలు–బుకుబద్ధము– నడుమునొప్పి–నిద్రలేకుండుట– బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2-8-0 ||

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు :: ట్రింకురోడ్డు, నెల్లూరు.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధము లభించును

బ్రాంచి: ట్రంకురోడ్డు - నెల్లూరు.

'నేతాజీ ఆమ్లా' హేరాయిల్

చల్లదనము నిచ్చును – కండ్లు మంటలు పోగొట్టును

అతికళ్లము – వేడివలనకల్గు తల – మూడు నొప్పులను పోగొట్టును

వనమూలికలతోకలిసి సువాసన చేర్చబడియున్నది.

అన్ని షాపులలో దొరకును

ఏజంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్,

బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవెల – తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15, పురవీధిపశ్చిమవీధి – తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —

రైతులోకం

(౭ వ పేజి కొరవ)

కించి, పంజాబ్ అప్పటికింకా అభివృద్ధి కాలేదు గనుకనూ, ధనిన్యక్తులో అభివృద్ధి కావడానికివున్న అవకాశాలదృష్ట్యా శాశ్వత సెటిల్ మెంట్ పద్ధతి పనికిరాదని తెలిసింది. కనుక 1848 లో ఇండియా సెక్రెటరీ ఆఫ్ స్టేట్, పర్మనెంటు సెటిల్ మెంటు పద్ధతిని రద్దుచేయమని గవర్నర్ జనరల్ కు ఆదేశం పంపాడు.

మహల్వారీ పద్ధతి

మొదట, ఆగ్రా, అయోధ్యలలోనూ తర్వాత పంజాబ్ లోనూ ప్రవేశపెట్టబడిన జాయింట్ గ్రామ పద్ధతి—లేక మహల్వారీ విధానం యొక్క సూత్రాలు 1833 వ సం॥పు 9 వ రెగ్యులేషన్ లో పేర్కొనబడినవి. ఈ పద్ధతిలో ఆయా గ్రామాలు వేర్వేరు యూనిట్లుగా వుండి, ఆస్తి యాజమాన్యం సంయుక్తంగా లేదా, సాముదాయకంగా వుండేది. ఈ గ్రామాలు లేక మహాల్సు చెల్లించవలసిన శిస్తు ప్రత్యక్షంగా తీర్మానం చేయబడేది. భూమి శిస్తు చెల్లించవలసిన బాధ్యత సంయుక్త భాగస్థులైన ఒక పెద్దమనిషిమీద విధించబడును. ఈ మహల్వారీ పద్ధతిలో అనుసరించే క్రమం, సెటిల్ మెంటు కాలం, చెల్లించే శిస్తు మొత్తం మొదలైన వివరాలన్నీ ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క తీరున వుంటాయి.

మధ్యపరగణాలలోని సెటిల్ మెంటు పద్ధతి ఆ గ్రామవాల్వారీ పద్ధతిని పోలివుంటుంది. ఆ రెండింటికీగల ప్రధాన విభేదం రాష్ట్ర ప్రభుత్వం మాల్గుజార్లనే పురాతన మహారాష్ట్ర రైతులను యాజమాన్యహక్కులు కలిగిన గ్రామ పెద్దలుగా గుర్తించబడడమే.

మహల్వారీ పద్ధతి ప్రవేశపెట్టడంలోని ప్రథమ ఆశయం గ్రామంలోని సాముదాయక రైతు విధానాన్ని భూమిమీద కలిగిన ఉమ్మడి హక్కులను గుర్తించడమే అయినా, కడపటికి ఏర్పడిన ఫలితం గ్రామ సముదాయాలు విచ్ఛిన్నం కావడమే.

రైత్వారీపద్ధతి

1792 లో ప్రప్రథమంగా ఈపద్ధతిని థామస్ మన్రో మద్రాసు రాష్ట్రంలోని బారా, మహాల్ జిల్లాలోనూ ప్రవేశపెట్టాడు. ఆటుతరువాత రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు బొంబాయిరాష్ట్రానికి వ్యాపింపజేశారు.

"1808, 1818 సంవత్సరాల మధ్యకాలంలో మద్రాసు రెవిన్యూబోర్డువారు రాష్ట్రంలోని గ్రామ సముదాయాలను గుర్తించవలసిన వివేకవంతమైన మార్గాన్ని ప్రోత్సహించారు. అయితే కంపెనీ ప్రభుత్వంలో గ్రామ సముదాయాల ప్రాతినిధ్యానికి స్థానంలేక పోయింది. కంపెనీ డైరెక్టర్ల మధ్యస్థులెవ్వరూ లేకుండా నేరుగా రైతులతో సంబంధం పెట్టుకోవడానికి తీర్మానించుకొన్నారు. వాటిమూలంగా మద్రాసు రాష్ట్రంలో గ్రామ సముదాయాలు క్షీణదశపట్టినవి." (ఆర్. సి. దత్తుగారి "విక్టోరియా కాలపు భారతదేశ ఆర్థిక చరిత్ర" లోనుండి)

"ఇండియాలో ఇంగ్లీషువారి పరిపాలనా చరిత్ర యందు పనికిమాలిన విఫల ఆర్థిక ప్రయోగాలు మెండు. ఆచరణలో అవన్నీ అప్రఖ్యాతములైనవి. బెంగాల్ లో హాయి పెద్ద ఎత్తున ఇంగ్లీషు భూస్వామ్య విధానపు ఆకృతిని సృష్టించారు. అక్కడ ఇండియాలో చిన్న చిన్న భూములు ఏర్పర్చారు. పశ్చిమోత్తర ఇండియాలో తమ శక్తినంతా ధారపోసి ఉమ్మడి యాజమాన్యంతో నిర్వహింపబడుతుండిన భారత సాముదాయక విధానాన్ని ప్రాణంలేని [illegible]గా

మార్చివేశారు" (కారల్ మార్క్సు "కాపిటల్" నుంచి).

గ్రామ సముదాయాలు-పురాతన భూమిహక్కులు

అనేక రాజకీయ, సాంఘిక యూనిట్లుగా ఏర్పడివుండిన గ్రామ సముదాయములయొక్క నిర్మాణం, వాటి కార్యాచరణములను గూర్చిన కాళి ప్రాయమే వుండినప్పటికీ, భూమిమీద యాజమాన్యపుహక్కు ఏవిధంగా అభివృద్ధి పొందినదనే విషయంలో ఈ గ్రామసముదాయాలపాత్రను గూర్చి అధికారులు భిన్నాభిప్రాయులైవున్నారు. సర్ హెచ్. మెయిన్ అభిప్రాయంలో అది ప్రాచీనమైన పద్ధతి సాముదాయక ఆస్తిహక్కు క్రమక్రమంగా మందగమనంతోకూడిన మార్గంలో సాముదాయక హక్కులోనుండి ప్రత్యేక ఆస్తిహక్కు ఉద్భవించింది. ఇండియాలో భూమి యావత్తు గ్రామసముదాయాల ఉమ్మడిహక్కులో వుండి, ఆయా కుటుంబాలు ఉమ్మడిగా సాగుబడి చేసేవారని నిరూపించడానికే మాక్సుముల్లర్, ఎల్ఫిన్‌స్టనులుకూడా ప్రయత్నించారు. కంచెలు, అడవులు, మేతకాలువలు- వీటిపై ఉమ్మడిహక్కు ఉన్నట్లు ప్రాచీన హిందూచట్టనిర్ణేతలు చెప్పినా కానీ సాగుబడి చేయబడిన భూములను ఉమ్మడి ఆస్తిగా భావించినట్లు తెలుపగల ఋజువేదీలేదని మరొయొక అభిప్రాయము. బేడిన్ పవల్ గారు "గ్రామసముదాయాలు" అన్నప్పుడు ఏవిధమైన సామాజిక, సాముదాయకహక్కు సూచింపబడటంలేదనీ, భూమిని ఉమ్మడిఆస్తిగా కలిగివుండటాన్ని సూచించడానికి ఆ పదమును ఉపయోగపెట్టరాదనీ, అందుకుమారు వ్యక్తిగతపు లేక కుటుంబపుహక్కు చాలా కాలంక్రిందనే వుండినట్లు తెలియుచున్నదనీ అభిప్రాయపడిరి.

ఇండియా సాగుబడిచేయబడ్డ భూమిమీద సాముదాయకమైన హక్కులేదనటం సరికాదు. అటువంటి హక్కులు ఇప్పటికీ పశ్చిమోత్తర పరగణాలలోనూ, మరికొన్ని భూమి హక్కులు గుర్తించబడ్డ పంజాబ్ లోనూ కలవు. బెంగాల్ లో కూడా మిడ్నాపూర్ జిల్లాలో కొండజాతుల వారిలో సాముదాయక భూమిహక్కులు 19-వ శతాబ్దపు తొలిభాగమందు వుండినవి.

ఆ జిల్లాలోనే కొండజాతి ప్రజల సముదాయపు పెద్దను "మండల్" అని పిలిచేవార్సు అందువల్లనే అక్కడ "మండలి" సెన్యూళ్లు ఏర్పడినవి. సాముదాయమంతటికీ మండల్ ప్రతినిధిగా పనిచేసేవాడు. గ్రామంలోని సముదాయమంతటికీ చెందిన భూమిని తన అధీనంలో పెట్టుకొని ఎవరెవరి అవసరాన్నిబట్టి వారివారికి భూమి పంచిపెట్టేవాడు. కొంత భూమి సముదాయమంతటియొక్క ఉమ్మడి ఉపయోగానికి ప్రత్యేకంగా ఉంచబడేది. సముదాయ హక్కులు వుండినట్లు అస్సాంలో గ్యారో కొండల్లోని జమ్మింగ్ వ్యవసాయంలోనూ, చిట్టగాంగ్ కొండ ప్రాంతాలలోనూ చిహ్నాలు కానవస్తాయి

ఈ మూడు విధములైన భూమి హక్కు విధానాలలోనుంచి, వివిధ రాష్ట్రములలో విభిన్నమైన హక్కులతో అన్నింటిమధ్య సంక్లిష్టమైన ఆర్థిక సంబంధంతో అనేక పద్ధతులు నెలకొన్నాయి. వీటి అన్నింటిలోని ప్రతియొక్కదానివల్ల ఏర్పడ్డ ఫలితాలు గ్రామ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగావడం వ్యవసాయ సంబంధంలేని మనుష్యులకు భూమిపైన ఆధిపత్యం ఏర్పడడం, శిస్తువసూలు చేసేవారిచే రైతాంగం దోపిడీకావడం. ఉత్పత్తిని అధికం చేయడానికి తగిన క్రియాను బద్ధమైన కృషి లోపించడం ఈ క్లిష్టసంబంధపు వివిధ శాఖోపశాఖలను వివరంగా వర్ణించడం కానీ వాటికి సంస్కరణలు సూచించడం కానీ చిక్కుతోకూడిన విషయం. అట్టుచేయుడం వృథా. ఎందువల్లనగా, కొత్త భూమి హక్కులను నిర్వచించునప్పుడు మనం భవిష్యత్తుపైని దృష్టిసారించాలి.

జమీన్దారీ రద్దుచట్టము

(శిస్తు తగ్గుదలచట్టంతో కలిపి)

వ్యాఖ్యాత

శ్రీ ఆర్. వెంకటసుబ్బరావుగారు

[మద్రాసు హైకోర్టువకీలు]

ప్రతి రూ॥ 1—0—0

పోస్టుఖర్చు ప్రత్యేకం

లభించు :

జమీన్ రైతు— నెల్లూరు.

* * *

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసుఆఫీసు,

విజయవాడ.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 177 of 49 E. P. 300 of 50

యేడెం రాఘవరెడ్డి ... —వాది.

పోరూరి రామానందం ... —ప్రతివాది.

వాదితరఫున ప్రతివాది తా॥ జప్తుచేయు యిస్థిరాయి వేలం కావలసిన స్థిరాస్థివివరము:-

గుంటూరుడిస్ట్రిక్టు అద్దంకి సబ్ రిజిస్ట్రారులోచేరిన కొర్రపాడు గ్రామంలో:- (1) సర్వే నెం 57 ద ఎ 20-0 ట్లలో [తూ] పోరూరి అంజయ్య, మెట్టభూమి [ద] యీనెంబరులోని ఎద్దుల మాలకొండారెడ్డి తాలూకు మెట్టభూమి [ప] గ్రాంటు కొర్రపాడు [ఉ] కొర్రపాడు పం॥ లోగ్రాంటు. యీలోని ఎ 2-6 ట్లు మెట్ట యినాంభూమి. (2) నెం 48/2 ద సర్వే ఎ 52-55 ట్లలో:[తూ] యీ నెంబరులోని కవ్వా భూమయ్య తాలూకు మెట్టభూమి [ద] యీనెంబరులోని కల్లూరి కాలు సాహెబు తా॥ భూమి [ప] యీ నెంబరులోని పోరూరి కిష్టయ్య తా॥ భూమి [ఉ] బద్దెవోలు పర్వారెడ్డి తా॥ భూమి. యీలోని ఎ 1-45 ట్లు మెట్ట యినాంభూమి. —వేలం తా॥ 9-10-50.

—వీరగంధం శ్రీరాములు—వాదివకీలు.

నెల్లూరు ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

O. P. No. 65 of 50

(1) మహమ్మద్ ఆదంఖాన్ (2) అయిషాబీబీ సాహెబా (3) హాబిబున్నీసాబేగం సాహెబా

—పిటిషనర్లు.

లేటు మహమ్మద్ రషీద్ ఖాన్ కు నెల్లూరు యింపీరియల్ బ్యాంకివారివల్ల చేరగల బాకీలు తాలూకు మొత్తం రు 1000/- లు వసూలు చేసుకొనుటకుగాను పిటిషనర్ల పేరటికి సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించవలసినకోరి పిటిషనర్లు పిటిషన్ దాఖలుచేసుకొని వున్నారు. యీ పిటిషన్ తే 7-10-1950 దికి వాయిదా వేసివున్నారు. ఇందునుగురించి ఏమైననూ ఆక్షేపణలువుండువారు నాటిదినం కోర్టుకుహాజరై తెల్పుకోవలెను.

—అప్పకాల రామనాథం-అడ్వకేటు.

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

S. C. 343 of 39 E. P. 112 of 5[illegible]

మ్యాదం నారాయణప్ప - పాలయ్య కొమార్డు, మైత్య్వాపారం - సా॥ కల్యాణదుర్గం —వాది.

(1) పిల్లి చన్నప్ప — గోనప్పకుమార్డు (2) కిల్లాడి కరప్ప — కరప్పకుమార్డు (3) కత్తె హనుమప్ప, కరప్పకుమార్డు - సా॥ నాగిరెడ్డిపల్లె — బైరసముద్రం మజరా - కల్యాణదుర్గం తా॥ —ప్రతివాదు.

3.వ ప్రతివాదికి నోటీసు:- పై నెంబరులోని వాది నీ స్థావరాస్తులను జప్తుచేయించి వేలమునకు కోరినాడు. వేలమునోటీసు వాయిదా 30-9-50 తేదికి వాయిదావేసినారు. ఆ వాయిదా నాటికి నీవు కోర్టుకుహాజరై నీ తకరారైనా వున్నయెడల తెల్పుకోవలెను. లేనియెడల నిన్ను ఎక్సుపార్టీ చేసి నీ పరోక్షములో తీర్మానించబడును.

—ఎ. వెంకటస్వామి—వాదిఅడ్వకేటు.

సోషల్ లాడ్జి — నెల్లూరు

(వినాయకసినిమా ఎదుట)

భోజన శాల

ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం.

ఒక పర్యాయం దయచేయండి.

నిర్వాహకుడు,

యస్. వి. రెడ్డి.

యోగ రత్నాకరము

ఆయురారోగ్యముల గోరువారందరు చదువదగినది ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13/- లు ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారివీధి— నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

[illegible] నెలసరిగా వాడితే [illegible] నుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులుపడ నవసరంలేదు. వారం మందు రు 7/- లు.

బొమ్మా కేశవులు,

(పక్షవాతస్పెషలిస్టు) పంతపేట— నెల్లూరు.

కుష్ఠు ** బొల్లి

వగైరా మేహ మచ్చలు-సెగ-సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి &కో.,

"రాజ్యలక్ష్మీనిలయము"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

బహారుచి

భలేవాసన

సాకమ్మాన్

కాఫీపొడి

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. చేసిన ఆర్డరులు శ్రద్ధగా పంపబడును.

గనాక్స్ వల్ల

[illegible]

శిస్తు తగ్గుదల చట్టం

2 అణాలు, పోస్టేజి 9 పైసలు

"జమీన్ రైతు" ఆఫీసునుండి వస్తుంది.



వేదికపై రాష్ట్రపతి టాండన్, ఆచార్య రంగా, శ్రీ కళా వెంకటాద్రినాయుడుగారలు, ఎస్. కె. పాటిల్ టాండన్‌తో మాట్లాడుచున్నారు

(మొదటి పేజీకొరవ)

పరిష్కారంలోనూడా భాషాప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పరచడం యీవాలుగు విషయాలలో మార్పులు చేయుటకు తీర్మానించబడింది.

పార్లమెంటరీబోర్డు పునర్నిర్మాణంలో నెహ్రూవర్గం పార్లమెంటరీ వ్యవహారాన్ని, కాంగ్రెస్‌నుండి పూర్తిగా వేరుచేయనిదీ, కాంగ్రెస్‌కు ముక్కిలేదు అని పట్టుబట్టడం; క్రొత్త నిబంధనావళి ప్రకారం నిర్మించబడే పార్లమెంటరీ బోర్డును పనిచేయనిచ్చి లోపాలుంటే సరిచేసుకోవచ్చునని పటేల్ తన నిశ్చితాభిప్రాయాన్ని వెలిబుచ్చడంతో ఆ సమస్యపై ఏలాటి నిర్ణయమూ జరుగకుండా వాయిదా వేయబడింది.

ఏప్రెల్‌లో జరిగిన నెహ్రూ-లియాకత్ ఒడంబడికను ఆమోదిస్తూ, యీ రెండు దేశాల మధ్య వున్నసంకీర్ణ వివాదాలను రాజకీయ పద్ధతిలో పరిష్కరించ